RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -139 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 7 మార్చి 2025

## విజయవాడ విశాఖ మెట్రోలకు

# నిధులివ్వండి

### కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కి తెలిపిన చంద్రబాబు

**మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని వెల్లడి**

**సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు వెల్లడి**



**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:
కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీలో కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి... కేంద్రమంత్రితో చర్చించారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి, పట్టణాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి ఈ ప్రాజెక్టులు కీలకమైనవని అన్నారు. ఈ ప్రాజెక్టులను వెంటనే ఆమోదించి, ఆర్థిక సాయం అందించండి. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, పట్టణీకరణ సవాళ్లను పరిష్కరించడంలో ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను వివరిస్తూ ఒక నోట్‌ను కేంద్రమంత్రికి సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాద్ మెట్రో రైలు ఆమోదించారు. విశాఖపట్నం, విజయవాడ ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. కీలక పారిశ్రామిక కేంద్రమైన విశాఖపట్నంలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తికానుందున, అప్పట్లోగా మెట్రో కారిడార్‌ను జాతీయ రహదారులతో అనుసంధానించడం చాలా ముఖ్యమని తెలిపారు. మొదటి దశలో ప్రధాన పట్టణ కేంద్రాలను అనుసంధానించడం లక్ష్యమని పేర్కొన్నారు. విమానాశ్రయం వరకు విస్తరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. రాజధాని అమరావతికి గేట్ వేగా విజయవాడ మెట్రో వ్యవస్థ ఏర్పాటుతో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేయాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. విజయవాడ పరిసరాల్లో ఆర్థికవృద్ధికి తోడ్పడటానికి ఇది చాలా అవసరమన్నారు.

# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

**బాధ్యతగా ఏపికి సహకారం అందిస్తున్నాం**

**బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నాం**

**మీడియాతో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్**

**విశాఖపట్నం,మార్చి, 06, ఆంధ్ర ప్రగతి:**
భారత్‌పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారని చెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. మిగతా 2లో...



# బదిలీ షేర్లపై స్టే విధించండి

**అక్రమంగా షేర్లను బదిలీ చేసుకున్నారు**

**విజయమ్మ, షర్మిల షేర్ల బదిలీపై**

**హైదరాబాద్ ట్రెబ్యునల్‌లో జగన్ పిటిషన్**

**విచారణ ఏప్రిల్ 3కు వాయిదా**


2లో

## ఎమ్మెల్సీగా నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేల సంతకాలు

**ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికలు**

**జనసేన నుంచి నాగబాబుకు చాన్స్**

**నాగబాబు నామినేషన్ పత్రాలు సిద్ధం చేస్తున్న జనసేన వర్గాలు**


2లో

# క్యూఆర్ కోడ్ తో రేషన్ కార్డులు

**గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసింది: నాదెండ్ల మనోహర్**

**అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నాదెండ్ల సమాధానం**

**గత ఐదేళ్లలో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేశారని వెల్లడి**

**కూటమి ప్రభుత్వం వచ్చిన ఆర్నెల్లలోనే 60 వేల మెట్రిక్ టన్నులు సీజ్ చేశారని వివరణ**


2లో


# వర్సిటీల్లో ఖాళీలు వాస్తవమే... ఈ ఏడాదే భర్తీ చేస్తాం

**: మండలిలో నారా లోకేశ్**

**శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ సమాధానం**

**వర్సిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి**

**3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరణ**



అమరావతి, **మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:
విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సాంకేతిక విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య, ఉద్యోగుల వివరాలు, ఖాళీల భర్తీ, యూనివర్సిటీల అభివృద్ధిపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. మిగతా 2లో...

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

**రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం న్యాయపరమైన చిక్కులు లేకుండా మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశాలు**

హైదరాబాద్,మార్చి, **06,** ఆంధ్ర ప్రగతి:
ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ముసాయిదా బిల్లుకు న్యాయపరమైన చిక్కులు లేకుండా తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణ, ఆ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై కూడా ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డుకు సంబంధించి ఎండోమెంట్ సవరణ బిల్లుపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది.



# వైరం నిజమే

**ఎన్టీఆర్ దగ్గర ఇద్దరమూ తర్ఫీదు పొందాం**

**ఎన్టీఆర్ ఆదేశాలను తప్పకుండ పాటించేవాళ్లం**

**దగ్గుబాటిలో ఇంతటి డెప్త్ ఉందనుకోలేదు**

**ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణలో సిఎం చంద్రబాబు**

విశాఖపట్నం,మార్చి, **06,** ఆంధ్ర ప్రగతి: మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రపంచతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తారని. మిగతాది 2లో...



# బ్యాంకింగ్ వ్యవస్థలోకి 1.9 లక్షల కోట్లు తేనున్న ఆర్బీఐ

**బ్యాంకింగ్ వ్యవస్థలోకి నిధులు జొప్పించేందుకు ఆర్బీఐ చర్యలు**

**ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ద్వారా ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోలు**

దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలోకి భారీగా నిధులను జొప్పించేందుకు ఆర్బీఐ మరోసారి చర్యలు ప్రకటించింది. ఏ విధంగా బ్యాంకింగ్ వ్యవస్థలకు నిధులు అందుబాటులోకి తీసుకొస్తామనే ప్రక్రియను వెల్లడించింది మిగతాది 2లో...



# క్యూఆర్ కోడ్ తో రేషన్ కార్డులు

శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేస్తే..... కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసిందని చెప్పారు. అంతేకాకుండా వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ ఉపయోగించడం జరిగిందని తెలిపారు.

“రాష్ట్రంలో 2019-2024 మధ్య పౌరసరఫరాల దాడులలో 76,854 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ అరెస్ట్ అయిన వారి సంఖ్య 9,664 మంది. ఇందులో 148 మందిని రెండుసార్లు కంటే ఎక్కువ పర్యాయాలు అరెస్ట్ చేశారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు జిల్లా సెషన్స్ కోర్టు ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయి. బియ్యంతో పాటు 512 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కాకినాడలో 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం జప్తు చేశారు. ఇందులో 25 వేల 386 మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. 13 సంస్థలపై కేసు నమోదైంది. క్షేత్రస్థాయిలో ఇప్పటికీ రేషన్ బియ్యం కోసం ఎదురుచూసే వాళు ఉన్నారు. త్వరలో క్యూఆర్ కోడ్ తో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం” అని నాదెండ్ల వివరించారు.

## వర్సిటీల్లో ఖాళీలు వాస్తవమే...
## ఈ ఏడాదే భర్తీ చేస్తాం: మండలిలో లోకేశ్

**(మొదటి పేజీ తరువాయి)**యూనివర్సిటీల్లో ఖాళీలు ఉన్నమాట వాస్తవమేనని తెలిపారు. ఈ ఏడాది ఖాళీలన్నీ భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వన్ మ్యాన్ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఆ ప్రక్రియ కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. “ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ విషయానికి వస్తే పరిశ్రమ నిపుణులతో ప్రాక్టీషనర్స్ పాఠాలు చెబితే బాగుంటుందని భావిస్తున్నాం. అక్రిడేషన్, క్వాలిటీ అస్యూరెన్స్ కూడా చాలా అవసరం. అది కూడా తీసుకువస్తున్నాం. ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్, కెపాసిటీ బిల్డింగ్, వారికి కావాల్సిన ఇంటర్నేషనల్ ఎక్స్ పోజర్ విజిట్ వంటివన్నీ ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. డిజిటల్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ చేస్తాం. బడ్జెట్ లో కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు రూ.2వేల కోట్లు కేటాయించడం జరిగింది. మౌలికవసతులు, పరిశోదనల కోసం ఆ నిధులను ఖర్చుపెడతాం. కేంద్ర కూడా అనేక కార్యక్రమాల కింద విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయిస్తోంది. వాటిని జతపరచి కార్యక్రమాలు చేపడతాం. విశ్వవిద్యాలయాల్లో నియామకాల అంశం కూడా కోర్టులో ఉంది. దీనిపై ఏజీతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. విశ్వవిద్యాలయాల్లో 4,330 శాంక్షన్ పోస్టులు ఉంటే కేవలం 1,048 పోస్టులు భర్తీ చేశారు. 3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేస్తాం.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ లో ఏపీ 9వ స్థానంలో ఉంది. 3 వ స్థానానికి తీసుకురావాలనేది లక్ష్యం. క్యూఎస్ ర్యాంకింగ్ లో టాప్-100లో ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం” అని అన్నారు.

## ఎమ్మెల్సీగా నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేల సంతకాలు

అమరావతి,**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:
ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఇటీవలే నోటిఫికేషన్ వచ్చింది. జనసేన పార్టీ నుంచి నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, ఎమ్మెల్సీగా నాగబాబు నామినేషన్ కు అవసరమైన పత్రాలను జనసేన వర్గాలు సిద్ధం చేస్తున్నాయి. తాజాగా, ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. సంతకాలు చేసిన వారిలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, పంతం నానాజీ, లోకం నాగమాధవి, ఆరణి శ్రీనివాసులు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, అరవ శ్రీధర్, బత్తుల బలరామకృష్ణ ఉన్నారు.

## బ్యాంకింగ్ వ్యవస్థలోకి 1.9 లక్షల కోట్లు తేనున్న ఆర్బీఐ

**(మొదటి పేజీ తరువాయి)**
బహిరంగ మార్కెట్ కార్యక్రమాల ద్వారా సెక్యూరిటీల కొనుగోలు, డాలర్, రూపాయి స్వాప్ వంటి చర్యల ద్వారా నెల రోజుల్లో మొత్తం రూ.1.9 లక్షల కోట్లు బ్యాంకులకు అందుబాటులోకి తీసుకురావాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నిర్ణయించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న పది బిలియన్ డాలర్లకు సమానమైన డాలర్ %-% రుపాయి స్వాప్ వేలాన్ని నిర్వహించిన ఆర్బీఐ .. లిక్విడిటీని మరింత పెంచాలని మరోసారి చర్యలు తీసుకుంది. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ద్వారా మొత్తం రూ.1 లక్ష కోట్లకు సమానమైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేస్తామని ఆర్బీఐ ప్రకటించింది. రూ.50వేల కోట్ల చొప్పున రెండుసార్లుగా మార్చి 12, మార్చి 18 తేదీల్లో ఈ సెక్యూరిటీస్ కొనుగోళ్ల ప్రక్రియను చేపట్టనున్నట్లు వెల్లడించింది. దీంతో పాటు మార్చి 24న మరో పది బిలియన్ డాలర్ల యూఎస్డీ, ఐఎన్ఆర్ బై, సెల్ స్వాప్ వేలాన్ని కూడా నిర్వహించనుంది. నగదు లభ్యతను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఆర్బీఐ తెలిపారు.

## మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంపు




అమరావతి, **మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:
మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంచినట్టు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ ఏడాది జనవరిలో 161 సేవలతో ప్రారంభించిన 'మనమిత్ర' అనతి కాలంలోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయి సాధించిందన్నారు. ఏపీలో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనమని చెప్పారు. పౌర సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం, సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు సౌలభ్యం, పారదర్శకతను పెంచుతుందని అభిప్రాయపడ్డారు. సామాన్యుల ప్రయోజనం కోసం పౌర, కేంద్రీకృత సేవలను తాము విస్తరిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. మన మిత్ర కోసం 955 2300 009కు సందేశం పంపాలని సూచించారు.

--------------


## అసెంబ్లీలో నిలదీస్తారనే భయంలో జగన్: ఆది

అమరావతి, **మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:జగమంతా ఈ జగములో చేయనన్ని తప్పులు వైకాపా అధినేత జగన్ చేశారని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి విమర్శించారు. తన తప్పులను అసెంబ్లీలో ప్రశ్నిస్తారనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రాకుండా తప్పించుకొని తిరుగుతున్నారని ఆరోపించారు. రాష్ట్రం బాగు కోసం జగన్ అసెంబ్లీకి రావాలని ఆదినారాయణరెడ్డి ఆహ్వానించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్ర స్థాయిలో ఖండించారు. జనసేన 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి ఘన విజయం సాధించిందని, వైకాపా 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తే కేవలం 11 సీట్లు మాత్రమే గెలిచిందని గుర్తు చేశారు.


# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

**(మొదటి పేజీ తరువాయి)**
అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్టు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు.కేంద్ర ప్రభుత్వంగా కాదు.. మా బాధ్యతగా ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నాం అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..అన్నారు.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో.. రెండో చర్చ విశాఖ లో నిర్వహించాం అన్నారు.. విశాఖలో బ్జడెట్ పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం అన్నారు.. ఇక, పోలవరం ప్రాజెక్ట్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చాం.. కేంద్ర ప్రభుత్వంగా కాదు, మా బాధ్యతగా సహకారం అందిస్తున్నాం అన్నారు.. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు ఎక్కువ మొత్తం కేటాయించాం.. స్టీల్ ఎ÷-లాంట్ ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్ల సహకారం అందిస్తున్నాం.. పారిశ్రామిక కారిడార్ కు.. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నాం అన్నారు. అయితే, సాంకేతిక సమస్యలు వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందన్నారు నిర్మలా సీతారామన్.. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చాము. ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం. అది జాతీయ ప్రాజెక్ట్ అని స్పష్టం చేశారు.. ఇక, 12 లక్షలు వరకు టాక్స్ కట్టే అవకాశం లేకుండా వెసులుబాటు ఇచ్చాము. సర్వీస్ సెక్టార్ లో నిర్దిష్టమైన ఆదాయం వస్తుంది. ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.. మరోవైపు.. నేను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించాను. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నాము. ఆత్మ నిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాలు నుంచి తెచ్చుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.. విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామని వెల్లడించారు..మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితి మీద పడుతుందన్నారు.. నూతన పద్ధతులు ద్వారా ఆదాయపను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేశామని తెలిపారు.. మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు.. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గుతుందని ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

# వైరం నిజమే



**(మొదటి పేజీ తరువాయి)**
ఆయన పుస్తకం రాస్తారని ఎప్పుడూ అనుకోలేదని.. వెంకటేశ్వరరావులో ఇంత డెప్త్ ఉందని తెలియదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలోని గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు , మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,ఎంపి శ్రీభరత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తమ కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి అని, వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు. ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందు పరిచారు. ఎన్టీఆర్ అప్పజెప్పిన బాధ్యతలు నెరవేర్చేవాళ్లమి చెప్పారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. కలిసి 40 ఏళ్లు ఉన్నామని.. ఆయనలో ఇంత డెప్త్ ఉందని.. పుస్తకం రాస్తారని ఎప్పుడూ ఊహించలేదని అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఒక డాక్టరని.. ఆయన లైఫ్‌ను చాలా బాగా గడుపుతారని, ఆయన డాక్టర్ ప్రాక్టీస్ చేయకుండా సినిమాలు తీశారని.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రిగా పనిచేశారని, ఒకసారి లోక్ సభ, మరోకసారి రాజ్యసభ మెంబర్‌గా ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటి వరకు ఆయన ఐదు పుస్తకాలు రాశారన్నారు. మొదటిది 'చరిత్రలో కొన్ని నిజాలు' రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 'ఏర్పాటు వాదం ఎందుకొచ్చింది' పుస్తకం రాశారని.. మూడో పుస్తకం.. 'ప్రపంచ తత్వం.. నాయకత్వం' రాశారన్నారు. నాలుగోది.. 'ప్రపంచ దేశాలు..పాలనా వ్యవస్థలు' రాశారు. ఇప్పుడు 'ప్రపంచ చరిత్ర' ఆది నుంచి నేటి వరకు పుస్తకం రాశారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం. గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడిందని చంద్రబాబు అన్నారు. తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం




సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని.. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు.


భారత దేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని.. అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని ఆమె కోరారు.

# బదిలీ షేర్లపై స్టే విధించండి

హైదరాబాద్,**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:
షేర్ల బదలాయింపునకు సంబంధించి హైదరాబాద్‌లోని జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్సీఎల్‌టీ)లో వైకాపా అధినేత జగన్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. కౌంటర్ దాఖలు చేసేందుకు వాద, ప్రతివాదులు సమయం కోరడంతో తదుపరి విచారణను ఎన్సీఎల్‌టీ ఏప్రిల్ 3కి వాయిదా వేసింది. తన పేరు మీద, వైఎస్ భారతి పేరు మీద ఉన్న షేర్లను తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని పిటిషన్ దాఖలు చేశారు. కనీసం తన సంతకాలు లేకుండా షేర్ల బదిలీ జరిగిందని తెలిపారు. విజయమ్మ, షర్మిల, సండూర్ పవర్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌ను ప్రతివాదులుగా పేర్కొన్నారు. బదిలీ చేసుకున్న షేర్లపై స్టే విధించాలని గత వారం జగన్... మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. తాజా పిటిషన్‌తో పాటు.. మధ్యంతర పిటిషన్లపైనా కౌంటర్‌లు దాఖలు చేయడానికి వాద, ప్రతివాదులు గడువు కోరడంతో తదుపరి విచారణను వచ్చే నెల 3కి వాయిదా పడింది. వైఎస్ ఫ్యామిలీలో ఆస్తి వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల షేర్లను అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశ్రయించారు. గురువారం ఈ కేసుపై ఎన్సీఎల్టీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తల్లి విజయలక్ష్మి, చెల్లి షర్మిల షేర్లు అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ జగన్ పిటిషన్‌లో తెలిపారు. షేర్ల బదిలీ పక్రియను వెంటనే రద్దు చేయాలని కోరారు. మరోవైపు జగన్‌తో సహా షర్మిల, ఇతర ప్రతివాదులు ఎన్సీఎల్టీలో మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి వాదిప్రతివాదులు సమయం కోరారు. అయితే, సరస్వతి పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటాల బదలాయింపులో షర్మిలను జగన్ అనవసరంగా లాగుతున్నారని ఇటీవల వైఎస్ విజయలక్ష్మి పేర్కొన్నారు. జగన్, తన భార్య భారతి రెడ్డి ట్రిబ్యునల్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని విజయలక్ష్మి నివేదించారు. సరస్వతి వాటాలపై సర్వహక్కులూ తనవేనని పేర్కొన్న విజయలక్ష్మి.. ఆస్తి వివాదాలతో తనను కోర్టులో నిలబెట్టారని, పిల్లల మధ్య వివాదంతో ఏ తల్లీ కోరుకోని విధంగా నిస్సహాయంగా కోర్టులో నిలబడాల్సి వచ్చిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యార్థుల ఆత్మహత్యలు బాధాకరం
### ఘటనలపై పూర్తిస్థాయి విచారణ : మంత్రి నారా లోకేశ్

అమరావతి, **మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:విద్యాసంస్థల్లో పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని మంత్రి లోకేశ్ అన్నారు కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలపై శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. పలు సమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయన్నారు. పాఠశాల విద్యలోనూ మానసికంగా వేధిస్తున్నారనే అంశాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.స్కూళ్లలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని నారా లోకేష్ అన్నారు. పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా సీరియస్‌గా భావిస్తుందని పేర్కొన్నారు. ఆత్మహత్యలపై నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపైనా ఉందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల మంది పిల్లలు దూరమయ్యారని అన్నారు. చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థలవైపు వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, టీచింగ్ స్టాఫ్ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



# బుర్రా రెడ్డి పల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా..!



## నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

-జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా.!
-నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు.
-గ్రామంలో పుట్టినా...కేంద్ర స్థాయిలో గుర్తింపు.
-నంద్యాల టూ విదేశాల్లో "అభిరుచి" హెూటల్స్.
-బ్రాండ్ అంబాసిడర్ గా మారిన అభిరుచి మధు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06:
పచ్చని పంటపొలాలు,చల్లటి వాతావరణం....సెలయేర్లు... పక్షుల కిల..కిల .. రావాలు...పంటపొలాల్లో భూ మాత మట్టి వాసన...కలుపులు తీస్తూ ,విత్తు నాటుతూ లయబద్ధంగా చేస్తున్న పనులకు అలసట లేకుండా పసందైన జానపద గీతాలు ఆలపిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు పల్లె పాటలు ఆలపించే చిన్న గ్రామంలో జన్మించి, వ్యవసాయాన్ని నమ్ముకున్న ఆ కుటుంబంలో మట్టిలో మాణిక్యంలా తల్లిదండ్రుల అభిరుచులకు తగ్గట్టుగా చిన్నతనం నుంచే సేవాభావం కల్గి కేంద్ర స్థాయిలో గుర్తింపు పొంది తల్లిదండ్రులకు,పుట్టిన గడ్డకు,పేరు తెచ్చి విదేశాల్లో వ్యాపారాలు విస్తరించే స్థాయికి ఎదిగిన నంద్యాల బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.ఆళ్లగడ్డ నియోజకవర్గం దొర్నిపాడు మండలం బుర్రారెడ్డి గ్రామంలో మధుసూదన్ రావు(అభిరుచి మధు) వ్యవసాయ కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదుగుతూ వ్యాపారం తో పాటు రాజకీయంగా ఒకొక్క మెట్టు ఎదుగుతూ ఉన్నత స్థాయికి అదిరోహిస్తున్నారు.ఎంత ఎత్తుకు ఎదిగినా కన్న తల్లిదండ్రులను,పుట్టిన గడ్డను మరచిపోవడం లేదు.చిన్నతనం నుంచే సేవాభావం ఉండడంతో ఆ సేవనే ఆయన ఉన్నతస్థానానికి టర్నింగ్ పాయింట్ గా మారింది.ఈ నేపథ్యంలోనే నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులుగా అభిరుచి మదు అయినా తర్వాత స్వగ్రామానికి చెందిన కాకర్ల రమేష్ చౌదరి ఆహ్వానం మేరకు జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి పుట్టిన గడ్డలో అడుగుపెట్టడంతో ఒక్క సారిగా కళ్ళలో ఆనంద భాష్పాలు కురిపిస్తూ,చిన్న నాటి చిలిపి సంఘటనలు గుర్తు చేసుకుంటూ తోటి మిత్రులను చూసి ఆనందంలో మునిగిపోయారు.చిన్న గ్రామంలో పుట్టి వ్యాపార పరంగా,రాజకీయ పరంగా ఎదిగిన అభిరుచి మధును సొంత మనిషి అని భావించిన గ్రామంలో ఉన్న చిన్నా,పెద్ద అందరూ ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఆయనకు బంతిపూల వర్షం కురిపిస్తూ,భారీ పూలదండలు వేసి,మంగళ వాయిద్యాల మధ్య గ్రామ విధుల్లో అంగ రంగ వైభవంగా స్వాగతం పలికారు.గ్రామంలోని పిల్లా,పెద్దలలో ఆప్యాయంగా పలకరించారు.ఇంటికి చేరుకున్న అభిరుచి మదు ను గ్రామానికి చెందిన పలువురు కలిసి చిన్న తనంలో చేసిన అల్లరి,చిలిపి చేష్టలు అన్ని గుర్తు చేశారు.గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ మంచి పేరు తీసుకొచ్చావని పొగడ్తలతో ముంచెత్తారు.ఈ సందర్భంగా అభిరుచి మదు మాట్లాడుతూ చిన్న గ్రామంలో పుట్టినా గ్రామంలో కుల మతాలకు అతీతంగా అందరూ అన్ని పండుగల్లో పాల్గొని వేడుకలు చేసుకుంటారని అన్నారు.గ్రామంలో ఉన్న దర్గా కు ఒక ప్రత్యేకత



ఉందన్నారు.జన్మనిచ్చిన తల్లిదండ్రులను,పుట్టిన గడ్డను మరచిపోకుండా ప్రతిఏటా గ్రామానికి వస్తానని,ఇక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు.గ్రామంలో విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదివి నంద్యాలలో వ్యాపార రంగం లో భాగంగా మొదట మెట్టు అభిరుచి హెూటల్ స్థాపించి మంచి పేరుతో పేస్టు డబ్బు సంపాదించానని అన్నారు.హెూటల్స్ ,రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో లాభాలు రావడంతో చేతనైన సేవా కార్యక్రమాలు చేయడంతో గుర్తింపు వచ్చిందని అన్నారు.అంచలంచెలుగా ఎదుగుతూ రాజకీయ పరంగా తెలుగుదేశం పార్టీలో కొన్నేళ్ళు ఉంది అనుకొని పరిస్థితుల్లో బిజెపి పార్టీలో చేరానని అన్నారు.పార్టీని బలోపేతం చేయడంతో ప్రధాని మోది,కేంద్ర మంత్రులు అమిత్ శా,జేపీ నడ్డా,రాష్ట్ర నాయకురాలు దగ్గు పాటి పురంధేశ్వరి ఆశీస్సులతో నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులుగా పదవి లభించింది.బ్రాండ్ అంబాసిడర్ అభిరుచి పర్ రావడంతో విదేశాల్లో సైతం అభిరుచి హెూటల్ పెట్టే స్థాయికి ఎదిగి ఇంటిపేరు సైతం అభిరుచి మదు అనే నామకరణం జరిగింది.జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,పుట్టిన గడ్డ రుణం తీర్చు కుంటానని అన్నారు.కేంద్ర నిధులతో గ్రామంలో రోడ్లు,కాల్వలు,ప్రధాని ఆవాస్ యోజన పథకం క్రింద గృహాలు వచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. బుర్రారెడ్డి పల్లెను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు.గ్రామాల్లో ఆప్యాయంగా మామ,బావ అనే పిలుపులు ఎంతో మధురంగా ఉంటాయన్నారు.గ్రామాల్లో అందరికీ పేరు,పేరు నా ధన్యవాదాలు తెలిపారు.







# మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి, 06:
మహిళల్లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి వ్యాపార రంగంలో స్థిరపడితే మరి కొంతమంది మహిళలకు ఉపాధినిచ్చే అవకాశాలుంటాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన చిరు వ్యాపారుల ప్రదర్శన, విక్రయ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో వారం రోజుల పాటు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా మొట్టమొదటి రోజు నుండి ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకొని ఆడబిడ్డ పుట్టిన వెంటనే ఒక మొక్క నాటడం లాంటి కార్యక్రమాలు కూడా చేపట్టామన్నారు. మహిళల్లో ఉన్న తపన, శక్తితో పాటు నైపుణ్యం తోడైతే పారిశ్రామికంగా ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.



ప్రస్తుతం ఉన్న సొసైటీలో మహిళలు వారికి ఉన్న భాదాలను అధిగమించి విజయాలు సాధించిన వారున్నారన్నారు. సమస్యల్లో ఉన్న మహిళలను స్వశక్తితో పైకి రావడానికి చేయూతను ఇవ్వాలన్నారు. పట్టణంలోని మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. తద్వారా మరి కొంతమంది మహిళలకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. మహిళా చిరు పారిశ్రామిక వేత్తలు ఎంతో నాణ్యతతో ఉత్పత్తులను తయారు చేసి చక్కటి మార్కెటింగ్ సౌకర్యం కల్పించి చేపట్టిన వృత్తిని లాభదాయకంగా మార్చుకొని మరి కొంత మందికి ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమన్నారు. ఇదే తరహాలో మరింత మందికి స్ఫూర్తినిచ్చి చేయూతనందిస్తే రానున్న మహిళా





దినోత్సవం నాటికి ఇంకా పెద్ద ఎత్తున మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మారే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి లీలావతి, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మెప్మా పిడి నాగ శివలీల తదితరులు పాల్గొన్నారు.


# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06: నంద్యాల పట్టణం నందు గల సయ్యద్ షా నూరుల్లా ఖాద్రి మసీదు నందు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. తెలుగుదేశం అభిమానులతో ఆయన ఉపవాస దీక్షను విరమింపచేశారు. అనంతరం ఎన్ఎండి ఫయాజ్ గారిని ముస్లిం మత పెద్దల శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ.. ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్ష ఉంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అల్లా కృప అందరిపై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సలాం మౌలానా, రఫీ ఉద్దీన్ మౌలానా మరియు 6 వార్డు టిడిపి ఇన్చార్జ్ పల్లె వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.?

# నంద్యాల ఎస్ డి పి ఐ కార్యాలయంలో ఈ డి సోదాలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06:
నంద్యాల ఎస్ డి పి ఐ కార్యాలయంపై ఈ రోజు మధ్యాహ్నం 12:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఈ డి అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల సమయంలో అధికారులు కార్యాలయాన్ని పూర్తిగా పరిశీలించి, డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ లావాదేవీలను సమగ్రంగా పరిశీలించారు.అయితే, చాలా గంటల పాటు జరిగిన ఈ తనిఖీల్లో ఎలాంటి అక్రమాలు లభించలేదు. దీనితో ఏమీ దొరకక నిరాశచెందిన ఈ డి అధికారులు చివరికి కార్యాలయం నుండి వెనుదిరిగారు. ఈ పరిణామం స్పష్టంగా రాజకీయ కక్షతో ప్రేరేపించబడిన చర్య అని ఎస్ డి పి ఐ నాయకులు మజీద్ ఖాన్ అభిప్రాయపడ్డారు.నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ దాడులు అధికార పార్టీ చేతిలో ఈ డి ఒక రాజకీయ ఆయుధంగా మారినట్లు స్పష్టంగా చూపిస్తున్నాయి. వప్పు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఎస్ టి పి ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య బద్ధంగా, చేస్తున్న నిరసనలకు భయపడే బిజెపి సంపరివార్ ఈడిని ఉపయోగించుకొని మా ఈ నిరసనలను ఆపాలనుకోవడం వారి మూర?త్వమని తెలిపారు. బిజెపి ప్రభుత్వం చేసే ప్రతి ప్రజావ్యతిరేక పనిని ఎదుర్కోవడంలో ఎస్ డి పి ఐ ముందు వరుసలో ఉంటుందని ఇటువంటి ఈడి , బీడీ దాడులకు భయపడే ప్రసక్తే లేదని తెలిపారు .ఇలాంటి అక్రమ దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారతాయి. మేము ఎప్పటికీ చట్టానికి లోబడి, ప్రజా హితాన్ని కాపాడే విధంగా పనిచేస్తాం అని పేర్కొన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.

### -సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలి. -సిఐటియు-ఎఐటియుసి డిమాండ్.

ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 06:
అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గత వైసిపి ప్రభుత్వం హయాంలో 42 రోజుల సమ్మె సందర్భంగా మంత్రుల కమిటీతో ప్రభుత్వం మినిట్స్ రూపంలో చేసిన సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు విడుదల చేసి అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,పట్టణ అధ్యక్షులు నక్కీ శ్రీకాంత్,ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు షేబారాణి,డోన్ నాయకురాలు సులోచన ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిలేఖ,నియోజకవర్గ కార్యదర్శి ఎస్తేరమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మార్చి10న విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అంగన్వాడీలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు సిడిపిఓ శంషాద్ బేగం కి వినతి పత్రం అందజేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం



అధికారం చేపట్టి ఎనిమిది నెలలు గడిచినా వేతనాలు పెంచడం లేదని,సమ్మె కాలపు ఒప్పందాల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.స్థానికంగా అంగన్వాడి వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.సెంటర్ అద్దెలు పెంచాలని,విద్యుత్తు చార్జీల భారం లేకుండా చూడాలని,పెండింగ్ లో ఉన్న టిఎ,డిఎ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు.సెంటర్లకు నేరుగా ప్రభుత్వము సరుకులు సప్లైచేయాలని కానీ ఇప్పటికీ అనేక సెంటర్లకు సరఫరా చేయడం లేదని స్టాక్ పాయింట్ నుంచి సరుకులు ఆటోల ద్వారా తెచ్చుకోవాలంటే 400 రూపాయలకు పైగా బారం పడుతుందన్నారు.కూరగాయల బిల్లుల ధరలు పెంచాలని,ప్రభుత్వమే గ్యాస్ ను సరఫరా చేయాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింపజేయాలని,ఐసిడిఎస్ ను స్థాపించి 50 సంవత్సరాలు అవుతుందని అప్పటినుండి అంగన్వాడి వర్కర్లు గర్భవతులకు,బాలింతలకు,చిన్నపిల్లలకు అనేక సేవలు చేస్తున్నారని కాని వారి సేవలకు అనుగుణంగా వేతనాలు మాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు విడుదల చేయాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా వారిని గుర్తించాలని,ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు పెంచి బలోపేతం చేయాలని ప్రభుత్వం ఆధీనంలోనే ఉంచాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సుమలత,రహమద్బి, గుల్జార్బి,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# తల్లాప్రగడ విశ్వసుందరమ్మ, సేవలు చిరస్మరణీయం.

## -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 06:
మార్చి 6 న స్వాతంత్ర్య సమరయోధురాలు తల్లాప్రగడ విశ్వసుందరమ్మ, జయంతి సందర్బంగా డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, తల్లాప్రగడ విశ్వసుందరమ్మ, జయంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.తల్లాప్రగడ విశ్వసుందరమ్మ 1899 మార్చి 6 జన్మించారు. ఈమె 1930లో ఉప్పు సత్యాగ్రహంలో చురుకుగా పాల్గొని జైలుకి వెళ్ళి 6 నెలలు శిక్షను అనుభవించారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. తల్లాప్రగడ విశ్వసుందరమ్మ 1949 ఆగష్టు 30 న స్వర్గస్తులైనారు. ఇటువంటి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లవేళల స్మరించుకుంటూ దేశంలోని విద్యార్థులందరూ సమాజసేవ లో భాగస్వాములై దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# శ్రీకాళహస్తి దేవస్థానం అభినందన సభలో మార్కెట్ ప్రసాద్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06: పంచభూత లింగాలలో వాయువుకు (గాలి )ప్రసిద్ధి చెంది, రాహు కేతు పూజలకు ప్రసిద్ధిగాంచి, దక్షిణ కైలాసంగా భారతదేశంలో తొలి శైవ క్షేత్రంగా విరాజిలుతున్న శ్రీ కాళహస్తి క్షేత్రం తిరుపతి జిల్లా నందు 2025 మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "అభినందన సభ "కార్యక్రమం లో మార్కెట్ ప్రసాద్ కు దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో మరియు మెమెంటు ఇచ్చి ఘనంగా సన్మానించారు. కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని కూరగాయల వితరణచేస్తూ, దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తున్న మార్కెట్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి మరియు ఎ ఎమ్ సీ మాజీ చైర్మన్ ఆర్ చెంచయ్య. శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహా మూర్తి. వన్ టౌన్ సీఐ గోపీనాద్. తొట్టంబడి సీఐ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ డిపిఐ కార్యాలయంపై ఇడి దాడిని ఖండించిన సిపిఐ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06:
నంద్యాల జిల్లా ఎస్డిపిఏ కార్యాలయంపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ దాడులు నిర్వహించడాన్ని సిపిఐ నాయకులు తప్పు పట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ లు మాట్లాడుతూ ఢిల్లీలో ఎస్డిపిఐ జాతీయ అధ్యక్షున్ని అరెస్టు చేసినందుకు నిరసన తెలిపినందుకు నంద్యాల జిల్లా ఎస్డిపిఐ కార్యాలయంపై దాడులు చేయడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రతి ఒక్క రాజకీయ పార్టీకి హక్కు ఉందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం సరైంది కాదన్నారు. ఇడి అధికారులు దాడులు చేయడం నియంతృత్వ చర్యలను తలపిస్తోందన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థ అయిన ఇడి ఇటువంటి దాడులు చేసి బెదిరించాలని చూడడం సరయింది కాదన్నారు. రాజకీయ నాయకుల్ని అక్రమ. అరెస్టులతో వేధించడం సిపిఐ ఖండిస్తుందని వారు పేర్కొన్నారు.

# శ్రీవారి అన్నప్రసాదంలో మసాలవడ

## లాంఛనంగా ప్రారంభించిన టిటిడి



తిరుమల, **మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి: శ్రీవారి దర్శనానికి తిరుమలకు వెళ్లే భక్తులు అన్నప్రసాదాన్ని మహా ప్రసాదంగా స్వీకరిస్తారు.. ఇప్పుడు శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం మరో శుభవార్త చెప్పింది.. తిరుమలలో భక్తులకు ఉచితంగా అందించే అన్నప్రసాదంలో మసాలా వడను చేర్చింది. తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు వడ ప్రసాదం అందించే కార్యక్రమాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఇప్పటికే శ్రీవారి అన్నప్రసాద మెనులో మసాలా వడను చేర్చింది టీటీడీ.. అవి ఇప్పటి వరకు కొంతమందికే అందుతుండగా.. గురువారం నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి తెచ్చారు..ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. తాను టీటీడీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, అన్నప్రసాద మెనూలో భక్తులకు అదనపు వస్తువును వడ్డించే ఆలోచనను ముందుకు తెచ్చాను అన్నారు.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినప్పుడు, ఆయన ఆ ఆలోచనకు అంగీకరించి ఆమోదించారని గుర్తుచేసుకున్నారు.. ఆలయ నిర్వహణలో ఇప్పటికే అధిక నాణ్యత గల పదార్థాలతో భక్తులకు అన్నప్రసాదాలను అందిస్తున్నట్లు తెలియజేశారు. భక్తులకు వడ్డించే వడల తయారీలో పప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పుదీనా మరియు సోంపులను ఉపయోగిస్తారని వెల్లడించారు.. తాను టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాక అన్నప్రసాదం మెనూలో అదనంగా ఒక పదార్థం పెట్టాలని ఆలోచన నాకు కలిగింది.. నా ఆలోచనను సీఎం దృష్టికి తీసుకెళ్లాను, ఆయన అంగీకారంతో.. గారెలను ఇవాళ ప్రవేశపెట్టాం.. నాణ్యమైన దినుసులతో భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలను మా అధికారులు వడ్డిస్తున్నారు.. ప్రతీ రోజు ఉదయం 10:30 నుండి సా 4 గంటల వరకు ప్రతిరోజు 35 వేల గారెలను భక్తులకు వడ్డిస్తాం.. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింతగా పెంచి, భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తామని ఎక్స్ లో పేర్కొన్నారు.

# ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలు

## - 8వ తేదీ రామకృష్ణ పి.జీ. కళాశాలలో పురస్కార ప్రధానం

పురస్కార గ్రహీతలు: రజియా సుల్తానా, డాక్టర్ శ్రీదేవి,విజయ కుమారి, రత్న లక్ష్మీ, వెంకటేశ్వరీ.



నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి




నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కవయిత్రి రత్న లక్ష్మీ



సంఘమిత్ర లో సేవలందిస్తున్న వెంకటేశ్వరి



రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ విజయ కుమారి



ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06:** ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకున్న మహిళలను పురస్కారాలతో సత్కరిస్తున్నది. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రజియా సుల్తానా, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ విజయ కుమారి, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రముఖ కవయిత్రి రత్న లక్ష్మీ,సంఘమిత్ర సేవా సంస్థ ద్వారా సేవలందిస్తున్న వెంకటేశ్వరి ఈ పురస్కారాల కోసం ఐఎంఏ పురస్కార కమిటీ ఆహ్వానించడం జరిగిందని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ,ఐఎంఏ నంద్యాల అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన రావు,కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన ప్రకటించారు. కార్యాచరణ వేగవంతం ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ నినాదం. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా లేదా మరింత ఉన్నతంగా చేరుకోవడానికి కార్యాచరణ వేగవంతం చేయడం ఈ సంవత్సర లక్ష్యం. ఆ దిశలో అందరూ కలిసి కృషి చేయాలని ప్రకటనలో కోరారు.

# పోలీసు కార్యాలయంలో విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం.

**-పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, బాధ్యతలు తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుంది.**

**-పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాంకేతిక ఉపకరణాల గురించి విద్యార్థులకు వివరించిన అధికారులు.**

**-మహిళలు మరియు చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మార్చి 06:
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూల్ రేంజ్ డిఐజి కోయ.ప్రవీణ్ ,నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ ఎన్.యుగంధర్ బాబు సూచనలతో నంద్యాల జిల్లా మహిళా పోలీసు స్టేషన్ వారి ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలో పోలీసులు వాడే 410 డీపీ మస్కట్,7.62 ఎంఎం బోల్ట్ యాక్షన్ రైఫెల్,7.62 ఎంఎం ఎస్ ఎల్ ఆర్, 7.62 ఎంఎం ఏ కె 47 రైఫెల్ 9 ఎంఎం కార్బన్ ,9 ఎంఎం పిస్టల్ వివెల్ పిస్టల్ 16 ఎంఎం పీపీ టి ,ఫెడరల్ గ్యాస్ గన్, టియర్ స్మోక్ గ్రనేడ్స్ ,టియర్ స్మోక్ షెల్ , 303 రఫీల్, 380 రివాల్వర్,ఫైబర్ లాఠీ ,హెల్మెట్ స్టోన్ గార్డ్,బాడీ ప్రొటెక్టోర్,పోలీసు వయర్ లెస్ కమ్యూనికేషన్, హేండ్ హెల్డ్ మెటల్ డిటెక్టోర్ ,డీప్ సర్చ్ మెటల్ డిటెక్టోర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టోర్ మొదలగు పరికరాలు అవి పనిచేయు విధానం గురించి పోలీసు అదికారులు విద్యార్థులకు వివరించారు. ఈ ఓపెన్ హౌస్ ను సందర్శించిన ఎస్ వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలకు నిరంతరం పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందని,మరియు జిల్లా పోలీసు కార్యాలయంలోని కమ్యూనికేషన్ కార్యాలయం, పోలీస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం , డిసిఆర్బి,సైబర్ క్రైమ్,పాస్పోర్ట్ మొదలగు కార్యాలయాల పనితీరు వారి రికార్డులు ఉపయోగించే పరికరాల గురించి వివరించగా విద్యార్థినిలు శ్రద్ధగా వింటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సబ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయ రెడ్డి గారు స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని,స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్ మరియు మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని అవగాహన కల్పించారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు.మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , నంద్యాల పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9154878120 మరియు ల్యాండ్ నెంబరు 08514 225097 నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి.

**-కష్టపడినా ప్రతి జనసేన కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది.**

**-జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ విడుదల.**

**-పవన్ కళ్యాణ్ ని అసెంబ్లీ గేటు కూడా తాగనివ్వమన్న వ్యక్తులు ఈరోజు ప్రతిపక్ష హెూదాని కోల్పోయారు.**




ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ మార్చి 06: ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నయూబ్ కమల్ , గుంటూరు నగర జనసేన పార్టీ సెక్రెటరీ ప్రసాద్ రావు, ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య , నంద్యాల జనసేన పార్టీ నాయకులు పిడతల సుధాకర్ పాల్గొని జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ను విడుదల చేశారు. నయూబ్ కమల్ గారు మాట్లాడుతూ మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ దశాబ్దం పాటు ఎన్నో కష్టనష్టాలు భరించి ఈరోజు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో పవన్ కళ్యాణ్ గారి కృషి ఎంతో ఉందని తెలియజేశారు. సమావేశం అనంతరం రంజాన్ ఉపవాసాల దీక్షల సందర్భంగా ఈద్గా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జండా మోసిన ప్రతి కార్యకర్తకు కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అవుతారని అంతవరకు ఓపికతో పార్టీలో పని చేయాలని ఆవిర్భావ దినోత్సవం కు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు



మాబు హుస్సేన్, నరేంద్ర యాదవ్, దూదేకుల బాబు, బ్రహ్మేంద్ర కుమార్, వెంకటసుబ్బయ్య, సురేంద్ర, బావికాడి గుర్రప్ప, ఆంజనేయులు, కోటి, శ్రీరాములు, రాజారాం, తిమ్మరాజు యాదవ్, చాకలి శివ, శీలయ్య, సజ్జన నాగేంద్ర, పోలా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు విచారణ అనంతరం చంద్రబాబుపై విమర్శలు గుప్పించిన గోరంట్ల మాధవ్

**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:



పోక్సో కేసులోని అత్యాచార బాధితుల పేర్లను బహిర్గతం చేశారనే కేసులో వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు విచారించారు. కాసేపటి క్రితం ఆయన విచారణ ముగిసింది. ఆయనకు పోలీసులు మరో నోటీసును ఇచ్చారు. విచారణ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వైసీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారని మాధవ్ మండిపడ్డారు. కేసులు పెడుతూ తమ అధినేత జగన్ ను ఆపాలని చూస్తే... సూర్యుడిని ఆపాలని చూసినట్టేనని చెప్పారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంనాటి ఎమర్జెన్సీని చంద్రబాబు గుర్తు చేస్తున్నారని అన్నారు. భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తున్నారని విమర్శించారు. తప్పుడు కేసులు, బెదిరింపులకు వైసీపీ నేతలు, కార్యకర్తలు భయపడరని చెప్పారు. తనకు పోలీసులు మరో నోటీసు ఇచ్చారని... విచారణకు సహకరిస్తానని పోలీసులకు చెప్పానని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 7 మార్చి 2025

# రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి.

**-రసాయనక ఎరువులు, క్రిమిసంహారక మందులకు స్వస్తి చెప్పండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06:
జిల్లాలోని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ లో రైతు సాధికారిక సంస్థ - ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతు సంఘాల సభ్యులను, రైతులను ప్రోత్సహించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు, జిల్లా పట్టు పరిశ్రమల అధికారి పరమేశ్వరి, కెవికే సైంటిస్ట్ బాలరాజు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి తదితర వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపేందుకు ముందుకు రావాలని సూచించారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వల్ల సారవంతమైన భూమి నిస్సారమై పోవడమే కాకుండా మనిషి ఆరోగ్యం కూడా దెబ్బ తినే సందర్భాలు అనేకం ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతిని మానవ జీవిత కాలం త్వరగా ముగిసిపోయే అవకాశాలున్నాయన్నారు. ఆహారపు అలవాట్లు సరిగ్గా పాటించకపోతే భవిష్యత్తులో భావితరాల వారు తీవ్ర అనారోగ్య ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. పూర్వపు రోజుల్లో మట్టి పాత్రల్లో ఆహార పదార్థాలు వండి సేవించే వారని, ప్రస్తుత రోజుల్లో ప్రెషర్ కుక్కర్లలో ఆహార పదార్థాలు వండడం వల్ల సంబంధిత మెటల్ నెమ్మదిగా ఆహార పదార్థాల్లో చేరి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు అనారోగ్య పరిస్థితులు దరిచేరవన్నారు. ప్రకృతి వ్యవసాయంలో శ్రమ అధికంగా ఉన్నప్పటికీ తక్కువ పెట్టుబడితో పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించే స్థాయికి రావాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు వేల్యూ ఎడిషన్ జత చేసి బ్రాండింగ్ తో మార్కెటింగ్ సౌకర్యం కలిగిస్తే అధిక లాభాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో నాణ్యమైన ఉత్పత్తులతో పాటు బ్రాండింగ్ ఇవ్వగలిగే స్థాయికి జిల్లా రైతులు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 1633అంగన్వాడీ కేంద్రాలు, 86 సంక్షేమ వసతి గృహాల ఆవరణలో కిచెన్ గార్డులు ఏర్పాటు చేసి ఆకుకూరలు పెంచి ఆహార పదార్థాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాలను ప్రకృతి వ్యవసాయ జిల్లాగా మార్చేందుకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై అధికారులు, శాస్త్రవేత్తలు వ్యవసాయ విధానాల పద్ధతులపై అవగాహన కల్పించారు. అంతకుముందు ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరిస్తున్న రైతులు బాల మద్దిలేటి, పగడం వెంకటేశ్వర్లు, మార్తమ్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో దేశవాళి వరి విత్తనాల్లో ఎన్నో పోషక విలువలు ఉన్నాయన్నారు. పిల్లాయి సాంబ, పొంగారు పొంగారు రైస్, మైసూర్ మల్లిక చిట్టి, చిట్టి ముత్యాలు, కాలనమ్మ , శివుని సాంబ తదితర పదిరకాల దేశవాళి విత్తనాల గురించి రైతులకు వివరించారు. జిల్లాలో విలేజ్ మాల్ ఏర్పాటు చేస్తే అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. అంతకుముందు ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు.

# మహిళా సాధికారతకు నిర్దేశించిన లక్ష్యాలపై దృష్టి పెట్టండి

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సక్రమంగా అమలు చేయండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి, 06:
మహిళా సాధికారతే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల లక్ష్యసాధనలో కుంటుపడితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో డిఆర్డిఎ శాఖ ద్వారా అమలయ్యే కార్యక్రమాల ప్రగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ డిఆర్డిఎ శాఖ ద్వారా అమలవుతున్న అన్ని పారామీటర్ల సంక్షేమ పథకాల లక్ష్యసాధనలో పూర్తి స్థాయి దృష్టి పెట్టి జిల్లా ముందంజలో ఉండేలా కృషి చేయాలని ఎపిఎం, సిసిలను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల మూడవ వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రిచే కలెక్టర్ కాన్ఫరెన్స్ ఉండనుందని లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా మెరుగైన స్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన లఖ్ పతి దిది, డ్రోన్ దిది లాంటి కార్యక్రమాల్లో ఎట్టి పరిస్థితుల్లో వెనుకంజలో ఉండకూడదన్నారు. బ్యాంక్ లింకేజ్, లఖ్ పతి, దిది కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యంలో ప్రగతి తక్కువగా ఉందని కలెక్టర్ ప్రశ్నిస్తూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశయాలకు తగ్గట్టుగా బాధ్యతలు నిర్వహించాలన్నారు. డిఆర్డిఎకు సంబంధించి ఉత్పత్తులు ఇంకా ఓఎన్డిసి సైట్ లో నమోదు కాలేదని, బ్యాంక్ లింకేజ్, ఉన్నతి, స్త్రీ నిధికి సంబంధించి రికవరీ శాతం, లోన్స్ రికవరీ శాతం తక్కువగా ఉందన్నారు. రానున్న పది రోజుల్లో కలెక్టర్స్ కాన్ఫరెన్స్ వున్న నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో ఏ అంశాల మీద సమీక్ష చేస్తారో సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. అప్పటిలోగా లక్ష్యాల్లో పురోగతి కనిపించకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏదైతే రుణం తీసుకుంటారో తిరిగి చెల్లించిన మొత్తాన్ని బుక్ కీపర్స్ సజావుగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమంలో స్వయం సహాయ సంఘాల మహిళలు తప్పనిసరిగా హాజరై పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపిఎం సీసీలను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, ఎపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మైనార్టీ సంక్షేమ వసతి గృహాలకు డైట్ బకాయిల విడుదల

**6 మైనారిటీ సంక్షేమ వసతి గృహాలకు చెల్లింపులు**
**ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా చెల్లింపులు**
**ప్రకటన విడుదల చేసిన ఏపీ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



అమరావతి,మార్చి, 06, ఆంధ్ర ప్రగతి:
రాష్ట్రంలోని మైనారిటీ సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి పెండింగ్ డైట్ బకాయిల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 5.50 కోట్లు విడుదల చేసిందని ఏపీ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. 2024 %-% 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డైట్ బకాయిల చెల్లింపుల కోసం నిధులను విడుదల చేసినట్లు బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన చెల్లింపులు ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా జరుగుతాయని ఆయన తెలిపారు.


# ఫోక్సో చట్టంపై అవగాహనా సదస్సు

## -తాత్కాలికమైన సంతోషం ఆనందం కోసం యువత కటకటాల పాలు కావద్దు.

**-శ్రీమతి బి. రాధా రాణిప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ నంద్యాల జిల్లా(సీనియర్ డివిజన్).**








ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06:
ఫోక్సో చట్టంపై కళాశాల విద్యార్థులకు అవగాహన కలిగించే ఉద్దేశముతో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో గురువారం నాడు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది.
ఈ సదస్సుకు కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా శ్రీమతి బి. రాధా రాణి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్) పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీమతి రాధారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని చిన్న పిల్లలు ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు పిల్లలు పట్ల సెక్సువల్ హరాస్మెంట్ కానీ ఫిజికల్ గా గాని ఇబ్బంది పెట్టడం హింసించడం అత్యాచారాలు చేయటం మానసికంగా శిక్షించడం, ఈవ్ టీజింగ్ చేయకూడదు. 2012లో చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్ వచ్చిందని. అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలపై ఇలాంటి అఘాయిత్యాలు చేసినప్పుడు ఫోక్సో చట్టం కింద అరెస్టు చేస్తుంది. ఈ చట్టము చాలా శక్తివంతమైనది నాన్ బేలబుల్ మరియు అరెస్ట్ వారెంట్ ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లల్ని సెక్షువల్ గా హింసించడం గాని అత్యాచారం చేయడం కానీ ఫోర్నో గ్రఫీకి ఉపయోగించడం కానీ ఇలాంటివన్నీ కూడా చేయకూడదు, ఒకవేళ అత్యాచారానికి లైంగిక దాడికి గురి అయినప్పుడు 18 సంవత్సరాల లోపు ముఖ్యంగా ఆడపిల్లలు వాళ్ళ పేర్లు కానీ వాళ్లకి సంబంధించిన వివరాలు మీడియాలో కానీ ఇతరత్రా ఎక్కడ బహిర్గతం చేయకూడదని దీనికి సంబంధించిన ఫోక్స చట్టం ఎంతో శక్తివంతమైనదని దీనికి ప్రత్యేకమైన కోర్టులు ఉన్నాయి. ఇలాంటి కేసులు కోర్టులలో చాలా తొందరగా ట్రైల్స్ జరిగి న్యాయం జరిగేటట్టుగా కృషి చేస్తాయి. ఈ చట్టం 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలు కానీ మగపిల్లలు కానీ ప్రతి స్టేజీలో వాళ్లను సంరక్షిస్తూ వాళ్ళు పెరగడానికి స్వేచ్ఛాయిత వాతావరణాన్ని న్యాయ సంరక్షణ కలిగించడం దీని ఉద్దేశమని అన్నారు. ఇలాంటి అంశాలు ఎంతో సున్నితంగా ఉంటాయి కాబట్టి వీటిని చైల్డ్ ఫ్రెండ్లీగా కోర్టులు భావించి వ్యవహరిస్తాయి. వీటికి సంబంధించిన విషయాలు ఎవిడెన్స్ ఎవరికైనా తెలిస్తే ముఖ్యంగా పౌరులు వారిని కాపాడవలసిన సంరక్షించవలసిన బాధ్యత మాత్రమే కాకుండా వాటికి తగిన ఆధారాలు కూడా సేకరించి కోర్టుకు సమర్పించవలసిన బృహత్తరమైన బాధ్యత ఉంటుంది. మీరు ఎంతో మేలు చేసిన వాళ్ళు అవుతారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులు సోషల్ మీడియా ప్రభావం వలన తాత్కాలికమైన అంశాలకు ఆకర్షితులై అయి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. అంతేకాదు చెడు వ్యసనాలకు బానిసవుతున్నారు. తల్లిదండ్రుల కష్టార్జితాన్ని పట్టించుకోవడం లేదు. బాధాకరమైన విషయం ఏమిటంటే ఇటువంటి సంఘటనలలో ఎక్కువగా కళాశాల విద్యార్థులు యువత భాగస్వామ్యం కావటం. జైలు పాలు కావటం జరుగుతూ ఉంది కాబట్టి విద్యార్థులు చాలా అప్రమత్తంగా ఉండాలి. ఆడపిల్లలు సాంప్రదాయ దుస్తులు చక్కటి వేషధారణ కలిగి ఉండాలి. చిన్నతనం నుండి మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలి. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో సమాజంలో యువతలో నేర ప్రవృత్తి పెరిగిందని ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు పసిపిల్లలను అత్యాచారం హింసించడం వంటి పనులు చేస్తున్నారని ఇది సమాజం హర్షించదగ్గ అంశాలు కాదని భారత దేశము సనాతన ధర్మం గురువుల పరంపర తల్లిదండ్రుల గొప్పతనం కలిగిన దేశం అని సమాజంలో ఉన్నతమైన పౌరులుగా ఎదగావలసిన యువత క్షణికమైన ఆవేశంలో చేయని పనులు నేరాలు చేసి జీవితకాల%శీ% శిక్షలు అనుభవించే అవకాశం ఉంటుందని కాబట్టి విద్యార్థులు ఇట్లాంటి అంశాల పట్ల అవగాహన కలిగి ఇతరులకు అవగాహన కలిగించాలని ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం కూడా అదే అని తెలియజేశారు. ఆడపిల్లలు కూడా జాగ్రత్తగా ఉండాలని తమ చుట్టూ ఏం జరుగుతుందో గమనిస్తూ ఉండాలని తమ వ్యక్తిత్వాన్ని పోగొట్టుకునే ఇతరులు మిమ్మల్ని కించపరిచే అవకాశాన్ని ఇవ్వకూడదని గొప్ప వ్యక్తిత్వం కోసము ఆడపిల్లలు ఎదగాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్, శ్రీ కేబివి సుబ్బయ్య మాట్లాడుతూ ఫోక్సోచట్టంపై అవగాహన కలిగించడం కోసం ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమతి రాధా రాణి అన్ని విషయాలు మీకు వివరిస్తారని విద్యార్థులు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏఎస్ ప్రగతి రెడ్డి మాట్లాడుతూ పిల్లలను లైంగిక నేరాల నుండి రక్షించుట కోసం చేసిన లైంగిక దాడి ఆశ్రీలత మొదలేనా నేరాల నుండి పిల్లలను కాపాడడం కోసం చట్టాన్ని రూపొందించారు. ఫోక్సోచట్టం కింద అరెస్టు చేసిన అంశాలన్నీ ఎంతో తీవ్రమైనవని కాబట్టి ఈ చట్టం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి సమాజంలో మీకు తెలిసిన వారికి మీ కుటుంబంలోని వారికి అవగాహన కలిగించాలని అందుకు మీరు సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని అందుకొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంకా ఫోక్సో చట్టము దాని పరిధి వివిధ అంశాలు పట్ల అనేకమైన అంశాలు విద్యార్థులకు వివరిస్తూ చక్కటి అవగాహన కలిగిస్తూ శ్రీమతి రాధా రాణి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శ్రీమతి రాధారాణినీ కళాశాల యాజమాన్యం మేమెంటో శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ యు వి ఎస్ కుమార్ డాక్టర్ లలితా సరస్వతి, మహేష్ గుప్తా, శ్రీమతి హిమబిందు, మురళీధర్ శ్రీకాంత్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ గీతం ఆలాపలతో కార్యక్రమం ముగిసింది.

# రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో నిలదీయండి

**పోలవరం ఎత్తు తగ్గింపు..విశాఖ స్టీల్ ప్రైవేటీకరణలపై మాట్లాడండి**

**డీ లిమిటేషన్ వ్యవహారంపైనా కేంద్రాన్ని నిగ్గదీయండి**

**పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపిలకు జగన్ సూచన**




అమరావతి,**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:

రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు.. రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో గట్టిగా గళం వినిపించండని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశర చేశారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తు ఎంతో కీలకం అన్నారు. ఈ ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం.. కేంద్ర కేబినెట్లో ఇద్దరు టీడీపీ మంత్రులున్నా.. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించక పోవడం దారుణం అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు టీడీపీ ఎంపీలు వ్యవహరిస్తున్నారని జగన్ మండిపడ్డారు.. ఆంధ్రుల హక్కుగా, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడుకోవాలి.. ప్రైవేటీకరణ జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజనపై రకరకాలుగా చర్చ సాగుతుంది.. ఉత్తరాదిలో పెరిగనట్లుగా దక్షిణాదిన సీట్లు పెరగవన్న ప్రచారం ఉంది.. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్రం నుంచి స్పష్టత వచ్చేలా పార్లమెంటలో ప్రస్తావించాలని ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు.. కేంద్రం, రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం డిమాండ్ చేయాలి.. అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు జరుగుతున్నాయి.. మొదట్లో ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించిన దేశాలు ఆ తర్వాత బ్యాలెట్ విధానానికే మారాయని గుర్తుచేశారు. నిరుపేదలకు వైద్య విద్యను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేశాం.. పూర్తయిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దిశలో చంద్రబాబు ప్రభుత్వం ఉందని.. విద్యార్థులకు వైద్య విద్య.. ప్రతి జిల్లాలో పేదలకు అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందించే ఉద్దేశంతో కొత్త మెడికల్ కాలేజీలు నిర్మించామన్నారు.. ఎన్నో వ్యవప్రయాసలకోర్చి అన్ని రకాలుగా నిధులు, భూములు సేకరించి కాలేజీలను నిర్మించాం.. వాటిని ప్రైవేటుపరం చేస్తూ మంచి ఉద్దేశాలను కూటమి ప్రభుత్వం నీరుగారుస్తోందని దుయ్యబట్టారు.

పోలవరం ప్రాజెక్టు ఎత్తు, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్, మిర్చికి మద్దతు ధర.. వన్ నేషన్ వన్ ఎలక్షన్.. రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ.. ఇంకా పలు అంశాలపై ఎంపీల సమావేశంలో చర్చ సాగగా.. డీలిమిటేషన్‌పైనా ఎంపీల సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.. నియోజకవర్గాల పునర్విభజనపై స్పష్టత రావాలి.. ఆ మేరకు కేంద్రం స్పందించేలా చొరవ చూపాలి.. సమావేశంలో పార్టీ ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు..

# పోలవరం, విశాఖ ప్లాంట్‌కు అధిక ప్రాధాన్యం

**ప్రాజెక్టుల పూర్తికి కట్టుబడి ఉన్నామన్న నిర్మలమ్మ**




విశాఖపట్నం,**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి::పోలవరం ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంగా కాకుండా తమ బాధ్యతగా సహకారం అందిస్తున్నామన్నారు. విశాఖలో వివిధ వ్యాపార వర్గాలు కేంద్ర బడ్జెట్‌పై పోస్ట్ బడ్జెట్ చర్చలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. విశాఖలో బ్జడెట్‌పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నామని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఎక్కువ మొత్తం కేటాయించినట్లు తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్లు సహకారం అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక సమస్యల వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందని కామెంట్స్ చేశారు. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని, ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.ఈ క్రమంలోనే తాను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించినట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. ఆత్మ నిర్బర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాల నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చేదన్నారు. విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామన్నారు.

# అంతుచిక్కని వ్యాధితో 13 మంది మృతి



ఛత్తీస్‌గఢ్,**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:
: రాష్ట్రంలోఅంతుచిక్కని వ్యాధి కారణంగా సుక్మా జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో నెల రోజుల వ్యవధిలోనే 13 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్రమత్తమైన అధికారులు గ్రామంలోని 80 మంది బ్లడ్ శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపారు. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న చిన్న గ్రామం ధనికొర్తలో ఈ ఘటన వెలుగు చూసింది. గ్రామంలో దాదాపు ప్రతి ఇల్లూ ఈ వ్యాధికి ప్రభావితమైంది. ఈవ్యాధి కారణంగా ఇప్పటి వరకూ 13మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మరణానికి ఖచ్చితమైన కారణం మాత్రం తెలియరాలేదు. బాధితులంతా వారి మరణానికి ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి, ని రంతర దగ్గుతో బాధపడినట్లు తెలిసింది. అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు ఆ గ్రామానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి స్థానికులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. 80మంది స్థానికుల బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ఈ అంతుచిక్కని వ్యాధితో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే సుక్మా చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కపిల్ దేవ్ కశ్మప్ మాత్రం.. ఈ మధ్య కాలంలో ఐదు మరణాలే నమోదైనట్లు చెప్పారు. వృద్ధాప్య సంబంధిత కారణాలతో జిల్లా ఆసుపత్రిలో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు తెలిపారు. మరో ఇద్దరి మరణాలకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు.

.......................................................................................

# రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తున్నాం : భారత్




న్యూఢిల్లీ,**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆయనపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నించడం కలకలం రేపుతోంది. ఈ అంశంపై భారత్ తాజాగా స్పందించింది. భద్రతాలోపంపై విదేశాంగ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తూ.. గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'విదేశాంగ మంత్రి జైశంకర్ యూకే పర్యటనలో చోటు చేసుకున్న భద్రతా ఉల్లంఘన ఫుటేజీని మేం చూశాము. వేర్పాటువాదులు, తీవ్రవాదుల రెచ్చగొట్టే చర్యలను, ప్రజాస్వామ్య స్వేచ్ఛ దుర్వినియోగం కావడాన్ని మేం త్రీవంగా ఖండిస్తున్నాము. ఇలాంటి సందర్భాల్లో ఆతిథ్య దేశం వారి దౌత్యపరమైన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చాలి. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటుందని మేం ఆశిస్తున్నాం' అని ప్రకటనలో పేర్కొంది. కాగా, జై శంకర్ ఈనెల 4న యూకే పర్యటకు వెళ్లిన విషయం తెలిసిందే. ఐదు రోజుల పర్యటనలో భాగంగా 9వ తేదీ వరకూ అక్కడే ఉండనున్నారు. ఈ నేపథ్యంలో పలు సమావేశాలకు హాజరవుతున్నారు. బుధవారం రాత్రి లండన్‌లోని ఛాతమ్ హౌస్ లో నిర్వహించిన అధికారిక సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు ముగించుకొని బయటకు వచ్చిన సమయంలో కొందరు ఖలిస్థానీ అనుకూల వ్యక్తులు దుశ్చర్యకు పాల్పడ్డారు. ఖలిస్థానీ జెండాలను ప్రదర్శిస్తూ భారత్, కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ గుంపులోని ఓ వ్యక్తి భారత జెండాను చేత పట్టి మంత్రి కారుకు అత్యంత సమీపంలోకి దూసుకొచ్చాడు. జాతీయ జెండాను అవమానించేలా ప్రవర్తించాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. కారువైపు దూసుకొచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం

**శంకుస్థాపన చేసిన ట్రస్టీ నారా భువనేశ్వరి -వచ్చే ఏడాదికల్లా అందుబాటులోకి తెస్తామని ప్రకటన**




విజయవాడ,**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి:
విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గురువారం ఉదయం శంఖుస్థాపన చేశారు. స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలోని సాయిబాబా గుడి వీధిలో 600 గజాల స్థలంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు.ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. ఐదంతస్థుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని.. సమాజానికి ఏది అవసరమో, సేవభావంతో అది చేసేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఏదైతే చెప్పామో అది చేసి చూపటమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. రక్తదానంతో పాటు తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులను ఆదుకునే లక్ష్యంతో ఇక్కడ సేవలు అందిస్తామని భువనేశ్వరి స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవకు ట్రస్టు తలుపులు ఎప్పుడు కొట్టినా 24 గంటలూ అందుబాటులో ఉంటామన్నారు. ఫిబ్రవరి 2026లో విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని నారా భువనేశ్వరి చెప్పారు. విద్య, వైద్య సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో భవన నిర్మాణం చేపడతామన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలని దాతృత్వం చాటుకునే వారు తమతో చేతులు కలపాలని కోరుతున్నామన్నారు. 25 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా హైదరాబాద్‌లో ప్రారంభమైన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నామన్నారు. నైపుణ్యం శిక్షణ ద్వారా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఎందరికో ఉచిత విద్య ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నామని, ఎప్పుడు ఎక్కడ విపత్తులు వచ్చినా సేవలు అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటోందని పేర్కొన్నారు. న్యూట్రిఫుల్ యాప్ ద్వారా డైట్ వివరాలు అందిస్తున్నామని, రక్తదానాన్ని ప్రతీ ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని కోరుతున్నానని నారా భువనేశ్వరి అన్నారు.

# గంజాయి మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

**రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చుతాం : హెూంమంత్రి వంగలపూడి అనిత**



అమరావతి,**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి: గంజాయి మాదక ద్రవ్యాల వినియోగంలో కూటమి ప్రభుత్వం సహించేదే లేదని హెూంమంత్రి వంగలపూడి అని అన్నారు. ఏపీ శాసమండలిలో మాదక ద్రవ్యాల వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని మొట్టమొదటి టార్గెట్‌గా పెట్టుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం ఇంటి దగ్గరే గంజాయి తాగి అత్యాచారం చేస్తే కనీసం నిందితులను గుర్తించే పరిస్థితి లేకుండా ఉన్నాయని మండిపడ్డారు. 2021 దేశ వ్యాప్తంగా 7 లక్షల 40 వేల గంజాయి దొరికితే అందులో 2 లక్షల గంజాయి ఏపీలో పట్టుపడిందని వెల్లడించారు. డ్రోన్ కార్పొరేషన్‌తో డ్రోన్‌లు వాడకం తీసుకొచ్చామని తెలిపారు. డ్రోన్ వస్తే పోలీసులు వస్తారని అనేక ప్రాంతాల్లో స్వయంగా గంజాయి పండిస్తున్న వాళ్లే ధ్వంసం చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. గంజాయి సాగు అనేది 90% వరకు తగ్గిపోయిందని తెలిపారు. నార్కోటిక్ చట్టం ప్రకారం సాగు చేసిన, అమ్మిన, దానిని ప్రేరేపించిన, దానిని ఉపయోగించిన గంజాయి విషయంలో కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. అనేక మంది వెనుకబడిన వర్గాల పిల్లలు ఈ కేసుల్లో ఇరుక్కున్న మాట వాస్తవమన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో గంజాయి నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి నియంత్రణలో భాగంగా ఆస్తులు జప్తు కూడా చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి కొకైన్ కేసు కూటమి ప్రభుత్వంలో కాదని.. 2021లో వైజాగ్‌లో మూడు గ్రాములకు సంబంధించి కొకైన్ కేసు నమోదు జరిగిందని చెప్పారు. 2025లో గుంటూరులో కొకైన్ కేసు నమోదు చేశామన్నారు. డ్రగ్ కంట్రోల్.. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లతో కోఆర్డినేషన్ చేస్తున్నామన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని మత్తు పదార్థాలకు బానిసలైన వారిని డీ అడిషన్ సెంటర్లకు పంపిస్తున్నామన్నారు. ఏపీలో సాగు తగ్గిన తర్వాత ఒడిస్సా నుంచి ఏపీకి ఎక్కువగా ట్రాన్స్‌పోర్టు అవుతుందన్నారు. 70 వేల కిలోల గంజాయిని ఒడిస్సా నుంచి వస్తున్న నేపథ్యంలో పట్టుకోవడం జరిగిందని.. దానిని స్మాష్ చేయడం జరిగిందన్నారు. ఒడిస్సా ప్రభుత్వంతో కూడా ఒక కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలతో కూడా కోఆర్డినేషన్ మీటింగ్లు ఏర్పాటు చేస్తున్నామని హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.

# తమిళనాడు డిప్యూటీ సీఎంకు సుప్రీంకోర్టులో ఊరట




చెన్నై,**మార్చి, 06,** ఆంధ్ర ప్రగతి::డీఎంకే నేత, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోరు ఊరట కల్పించింది. సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు గానూ కొత్త కేసులు ఏవీ నమోదు చేయొద్దని సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. కాగా, 'సనాతన ధర్మం'పై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై హిందూ సంఘాలు, పలువురు తీవ్రంగా తప్పుపట్టారు. ఇక ఆయన వ్యాఖ్యలపై దేశావ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అనేక ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదయ్యాయి. తాజాగా బీహార్‌లో ఇదే అంశంపై మరో కేసు నమోదైంది. దీంతో ఉదయనిధి స్టాలిన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఏకీకృతం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. సనాతన ధర్మం అంశంలో కోర్టు అనుమతి లేకుండా ఉదయనిధి స్టాలిన్‌పై కొత్త కేసులు ఏవీ నమోదు చేయొద్దని ఆదేశించింది. 2023లో చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. "సనాతన ధర్మం' డెంగీ, మలేరియా లాంటిది. దాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. దీంతో స్టాలిన్ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేగాయి. ఈ వ్యాఖ్యలపై పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే, ఉదయనిధి మాత్రం తన వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నానని.. ఈ విషయంలో క్షమాపణలు చెప్పేదే లేదని తెగేసి చెప్పారు.

# తెలంగాణ ప్రీమియర్ లీగ్ వచ్చేస్తోంది

## ● హైదరాబాద్?లో కొత్త క్రికెట్ స్టేడియానికి అడుగులు

## ● 150 ఎకరాల్లో స్టేడియం నిర్మాణం



హైదరాబాద్‌లో కొత్త క్రికెట్ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటున్నట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు తెలిపారు. అలాగే తెలంగాణలో 10 ఉమ్మడి జిల్లాల్లో పది కొత్త మైదానాలను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. రీసెంట్?గా ఈటీవీ భారత్?కు జగన్ మోహన్ రావు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఎక్స్?క్లూజివ్? ఇంటర్వ్యూలో ఆయన కీలక విషయాలు వెల్లడించారు. 'హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అనేది తెలంగాణ మొత్తానికి చెందినది. నాలుగు కోట్ల ప్రజలకు చెందినది. హైదరాబాద్?లో ఒకే మైదానం ఉంది. జింఖానాలాంటి నదుపాయాలున్న స్టేడియాలను 10 ఉమ్మడి జిల్లాల్లో నిర్మించాలనుకుంటున్నాం. రాజీవ్ గాంధీ స్టేడియం సీటింగ్ కెపాసిటీ 37,000. నేను తెలంగాణ ప్రభుత్వాన్ని 100 ఎకరాలకు పైగా భూమిని ఇవ్వాలని అభ్యర్థించాను. అక్కడ 60,000–లక్ష మంది కూర్చునే సామర్థ్యం గల స్టేడియాన్ని నిర్మించాలనుకున్నాము' 'తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఇదే విషయంపై అభ్యర్థించాం. దీనికి సానుకూలంగా స్పందిస్తూ 150 ఎకరాలు ఇస్తామని ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. మేము 100 ఎకరాలు అడిగితే, ప్రభుత్వం కొత్త స్టేడియం కోసం 150 ఎకరాలు ఇస్తామని చెప్పింది. అక్కడ 30– 40 మినీ స్టేడియాలు, కార్ పార్కింగ్?తో కూడిన పెద్ద మైదానాన్ని నిర్మిస్తాం. ఒకటి లేదా రెండేళ్లలో మేము ఆ ప్రక్రియను ప్రారంభిస్తాం' అని జగన్? మోహన్ రావు తెలిపారు. బేగంపేట్ విమానాశ్రయానికి సమీపంలో 4,000– 5,000 ఎకరాల భూమితో కొత్త నగరాన్ని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి నాకు చెప్పారు. అందులోనే క్రీడా సౌకర్యాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నామని ఆయన అన్నారు. గోల్ఫ్ అసోసియేషన్, ఇతర అసోసియేషన్లకు అక్కడే భూమి ఇస్తున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్?కు కూడా అక్కడే 150 ఎకరాల భూమిని కేటాయిస్తారు. ఐపీఎల్?లో తెలంగాణకు చెందిన ఎక్కువ మంది ప్లేయర్లను ఫ్రాంచైజీలు తీసుకోలేదు. సిరాజ్, తిలక్ వర్మను మాత్రమే రెండు ఫ్రాంచైజీలు కొనుగోలు చేశాయి. నేను చాలా ఐపీఎల్ ఫ్రాంచైజీలను మరికొంత మంది ఆటగాళ్లను తీసుకోవాలని అభ్యర్థించాను. కానీ, వారి అవసరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారు. మన ఆటగాళ్లను ఐపీఎల్?లో తీసుకోవట్లేదు. ముంబయి, కర్ణాటక, చెన్నై (తమిళనాడు) లీగ్?ల్లో ఆడిన ప్లేయర్లను కొనుగోలు చేస్తున్నారు. అందుకే తెలంగాణ ప్రీమియర్ లీగ్ ప్రారంభిస్తున్నాం. ఐపీఎల్?లో ఎంపికయ్యేందుకు ఆటగాళ్లకు ఈ లీగ్ బాగా ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. ఐసీసీ ఛైర్మన్, బీసీసీఐ మాజీ కార్యదర్శి అనుమతి ఇచ్చేందుకు సహకరించారు. తెలంగాణ ప్రీమియర్ లీగ్ కు అనుమతి ఇచ్చినందుకు బీసీసీఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హేమాంగ్ అమీన్?కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఐపీఎల్ ముగిసిన తర్వాత జూన్?లో తెలంగాణ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కావొచ్చు. టీపీఎల్?ను మొదటి రెండేళ్ల 6–8 జట్లతో ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నాం. ఆ తర్వాత అవసరం అయితే 10 జట్లను ఏర్పాటు చేస్తాం. అపెక్స్ కౌన్సిల్, ఏజీఎంలతో సంప్రదించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటాం. కొత్త ప్రతిభను ప్రోత్సహించడానికే టీపీఎల్. కొత్త ఆటగాళ్లను తీసుకొని వారికి ఉప్పల్ స్టేడియం, మా అకాడమీలలో కోచింగ్ ఇవ్వాలనుకుంటున్నాం. రాజీవ్ గాంధీ స్టేడియంలో టీపీఎల్ అన్ని మ్యాచ్?లు జరుగుతాయి.

# షమీ మంచి నీళ్లు తాగడం నేరం కాదు

## ● క్రికెటర్‌కు బాసటగా ముస్లిం మత పెద్దలు

చాంపియన్స్ ట్రోఫీలో ఆడుతున్న భారత ఆటగాళ్ల ఏకాగ్రతను దెబ్బతీసేలా మహమ్మద్ షమీపై కొంత మంది చేస్తునన విమర్శలు మంచిదని కాదన్న ముస్లిం మత పెద్దలు అంటున్నారు. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో మహమ్మద్ షమీ ఎనర్జీ డ్రింక్ తాగుతున్న వీడియో వైరల్‌గా మారింది. ప్రస్తుతం రంజాన్ మాసం నడుస్తోందని ముస్లింలు అందరూ రోజా ఉపవాసాలు పాటించాలని భావిస్తున్నారు. కనీసం మంచి నీళ్ల కూడా తాగరని అంటున్నారు. ఈ నిబంధనను షమీ ఉల్లంఘించాడని కొంత మంది మత పెద్దలు ఆరోపణలుచేస్తున్నారు. క్రీడాకారులు మైదానంలో ఆడుతున్నపుడు గ్లూకోజ్ వాటర్ లేదా మరేదైనా డ్రింక్స్ తాగుతారు. బాడీ అలసిపోకుండా ఉండేందుకు ఎనర్జీ కోసం ఇలా చేస్తారు. ఒకవేళ ఏదైనా ఆట ఆడుతున్నపుడు దాహం వేసినా ఎనర్జీ డ్రింక్ తాగకపోతే అది డీహైడ్రేషన్‌కు గురై కళ్లు తిరిగే అవకాశం ఉంటుంది. అందువల్లనే క్రీడాకారులు మైదానంలో కాస్త బ్రేక్ తీసుకుని మరీ డ్రింక్స్ తాగుతారు. అందుకే షమీ తప్పేమీ చేయలేదని.. చాలా మంది మద్దతు తెలుపుతున్నారు. పవిత్ర మాసంలో ఉపవాసాలు ఉండాలి కానీ.. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి.. మినహాయింపును ఇస్లాం ఇచ్చిందని ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రతినిధి తెలిపారు. షమీని నిందించడం కరెక్ట్ కాదని అత్యధిక మంది ముస్లిం మత పెద్దలు స్పష్టం చేస్తున్నారు. పాకిస్తాన్ ఆటగాళ్లు అందరూ అదే పని చేస్తున్నారన్న సంగతిని గుర్తించాలని అంటున్నారు. షమీపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్న వారెవరికీ ఇస్లాంపై సరిగ్గా అవగాహన లేదని ఎక్కువ మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగాషమపై కొందరు చేసిన విమర్శలు అసూయతోనే చేశారని అంటున్నారు.

# ఐపీఎల్ 2025లో బీసీసీఐ కఠిన నిబంధనలు

## ● ఆటగాళ్ల క్రమ శిక్షణ కోసం కొత్త ఆంక్షలు!!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 త్వరలోనే మొదలు కానుంది. మొత్తం 10 ఫ్రాంచైజీలకు కొత్త నిబంధనలు అమలు చేయనుంది బీసీసీఐ. ఈ నిబంధనలు ఆటగాళ్లతో పాటు కుటుంబసభ్యులకు కూడా వర్తించనుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇవి కాస్త కఠినమైన ఆంక్షలే. ఆటగాళ్లు ఇకపై టీమ్ బస్సులోనే ప్రయాణ చేయడం, కుటుంబసభ్యులు డ్రెస్సింగ్ రూమ్స్‌లో ప్రవేశించకూడదనే నిబంధనలు ఉన్నాయి. ఐపీఎల్‌లో పాల్గొనే ఆటగాళ్లు ప్రాక్టీసు కోసం టీమ్ బస్సులోనే ప్రయాణించాల్సి ఉంటుంది. వ్యక్తిగత వాహనాల్లో రాకూడదు. ఐపీఎల్ మ్యాచ్ అనంతరం జరిగే ప్రజంటేషన్ వేడుకల్లో స్లీవ్‌లెస్ జెర్సీలు ధరించకూడదు. ఫార్మల్ డ్రెస్సింగ్ ఉండాలి. ఇది పాటించకపోతే మొదటిసారి వార్నింగ్ ఇస్తారు. రెండోసారి జరిమానా విధిస్తారు. ఆటగాళ్లు తమ గుర్తింపు కార్డును విధిగా వెంట తెచ్చుకోవాలి. ఐపీఎల్ ప్రాక్టీసు రోజుల్లో కుటుంబసభ్యులు, స్నేహితులు డ్రెస్సింగ్ రూమ్‌లో ప్రవేశించడానికి వీల్లేదు. మ్యాచ్ ప్రాక్టీసు జరిగేటప్పుడు మాత్రమే సిబ్బందిని డ్రెస్సింగ్ రూమ్‌లోకి అనుమతిస్తారు. ఆటగాళ్ల స్నేహితులు, కుటుంబసభ్యులు ఇతర వాహనాల్లో ప్రయాణం చేయాలి. బౌండరీ లైన్ వెలుపల ఉన్న ఎల్ఈడీ బోర్డులపై బంతిని కొట్టకూడదని బీసీసీఐ హెచ్చరించింది. ఆటగాళ్లలో మరింత క్రమశిక్షణ పెంచేందుకే కఠినమైన నియమాలు అమలు చేస్తున్నట్టు బీసీసీఐ తెలిపింది.

# దక్షిణాఫ్రికా మోస్ట్ అన్ లక్కీ జట్టు

## - సెమీస్‌లో ఎక్కువసార్లు ఓడిన జట్టుగా రికార్డు

ఐసీసీ టోర్నీల్లో దక్షిణాఫ్రికాకు ఇంకా దురదృష్టం వెంటాడుతూనే ఉంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టేబుల్ టాపర్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా సెమీస్‌లో మరోసారి ఓడిపోయింది. సెమీస్‌లో ఓడిపోవడం షరా మామూలే అన్నట్టుగా కివీస్ చేతిలో పరాజయంతో ఇంటి దారిపట్టింది. దక్షిణాఫ్రికాలో అగ్రశ్రేణి ఆటగాళ్లున్నారు. మ్యాచ్‌ను నిలబెట్టి నెగ్గించే సత్తా సామర్థ్యం కలిగిన ప్లేయర్లు ఉన్నారు. అయినా ప్రతిసారీ అదే దురదృష్టం ఓటమి రూపంలో వెంటాడుతుంటుంది. లీగ్ దశ వరకూ అద్భుతంగా ఆడి ఆ తరువాత వెనుదిరగడం ఆ జట్టుకు అలవాటుగా మారింది. ఇప్పటి వరకూ ఐసీసీ వన్డే టోర్నీల్లో 10 సార్లు సెమీఫైనల్స్ ఆడిన ప్రోటీస్ జట్టు 9 సార్లు ఓడిపోయింది. సెమీస్‌లో ఎక్కువసార్లు ఓడిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. ప్రతిసారీ భారీ అంచనాలతో అడుగు పెట్టడం ఆ తరువాత ఒత్తిడికి గురై ఓడిపోవడం సాధారణమైపోయింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 1998 తొలి ఎడిషన్ గెలిచిన దక్షిణాఫ్రికా ఆ తరువాత ఏ మెగా టోర్నీలోనూ విజయం సాధించలేదు. 2000, 2002 ఛాంపియన్స్ ట్రోఫీల్లో సెమీ ఫైనల్స్‌కు చేరినా రెండు సార్లు టీమ్ ఇండియా చేతిలో ఓడిపోయింది. 2006, 2013 సీజన్లలో కూడా సెమీస్‌లో అడుగుపెట్టి ఓడిపోయింది. ఇప్పుడు తాజాగా 2025లో కూడా సెమీస్ వరకూ టేబుల్ టాపర్గా నిలిచి న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. వన్డే ప్రపంచకప్‌లో కూడా దక్షిణాఫ్రికా పరిస్థితి ఇలానే ఉంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన 1992 ప్రపంచకప్ వాస్తవానికి దక్షిణాఫ్రికాకు తొలి వరల్డ్ కప్. మొదటి ప్రయత్నంలోనే సెమీస్‌కు చేరింది. వర్షం కారణంగా ఇంగ్లండ్ చేతిలో ఓడిపోయింది. 1999 ప్రపంచకప్‌లో కూడా సెమీస్‌లో అడుగుపెట్టి ఆస్ట్రేలియాతో గెలవాల్సిన మ్యాచ్ను టై చేసుకుంది. రన్‌రేట్ ఆధారంగా ఆస్ట్రేలియా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఆ తరువాత 2007లో ఆస్ట్రేలియా చేతిలో, 2015లో న్యూజిలాండ్ చేతిలో ఇదే పరిస్థితి. 2015 సెమీఫైనల్ అయితే పూర్తిగా దక్షిణాఫ్రికా స్వయం కృతాపరాధం. ఈ మ్యాచ్‌లో వర్షం కారణంగా 43 ఓవర్లకు మ్యాచ్ కుదించడంతో ప్రోటీస్ జట్టు నిర్ణీత 43 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం కివీస్ టార్గెట్ 298 అయింది. ఈ మ్యాచ్‌లో గ్రాంట్ ఇలియట్‌ను రన్ అవుట్ చేసే ఛాన్స్‌ను దక్షిణాఫ్రికా మిస్ చేసుకోవడంతో మ్యాచ్ చేజారిపోయింది. తాజాగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో కూడా ఓటమితో కంట తడిపెట్టుకున్న దృశ్యాలు ఇప్పటికీ క్రికెట్ అభిమానులు మర్చిపోలేరు.

# వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ముష్ఫికర్ రహీమ్

సీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఇంకా ముగియలేదు. అంతకు ముందే రిటైర్మెంట్లు ప్రారంభమయ్యాయి. సెమీఫైనల్ ఓటమి తర్వాత ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ వన్డే క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పుడు మరో గొప్ప ఆటగాడు రిటైర్ అయ్యాడు. బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్ కూడా వన్డే క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. ఈ విషయాన్ని ఆయన తన ఫేస్బుక్ పేజీలో ప్రకటించాడు. బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్ ఫేస్బుక్ లో ఇలా రాశాడు.. "ఈ రోజు నుంచి వన్డే ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటిస్తున్నాను. కెరీర్ మొత్తం ఎంతో నిజాయితీతో, అంకితభావంతో దేశానికి ప్రాతినిధ్యం వహించాను . అయితే గత వారం రోజుల్లో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. 19 ఏళ్లగా మద్దతు ఇచ్చిన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులకు ధన్యవాదాలు. "అని తన మనసులోని మాటను బయటపెట్టాడు. ముష్ఫికర్ రహీం 2006 ఆగస్టులో జింబాబ్వేపై వన్డే అరంగేట్రం చేశాడు. ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో అత్యధిక మ్యాచ్ లు ఆడిన బంగ్లాదేశ్ ఆటగాడిగా నిలిచాడు. రహీమ్ 274 మ్యాచ్ లు ఆడి 36.42 సగటుతో 7,795 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. ముష్ఫికర్ రహీం కెరీర్ లో బెస్ట్ స్కోరు 144 పరుగులు. వికెట్ కీపర్ గా 243 క్యాచ్ లు పట్టాడు. స్టంప్స్ వెనుక 56 స్టంపింగ్ లు చేశాడు.2025 ఛాంపియన్స్ ట్రోఫీలో ముష్ఫికర్ రహీమ్ బ్యాటింగ్ లో పూర్తిగా విఫలమయ్యాడు. రెండు మ్యాచ్ లలో రహీమ్ కేవలం రెండు పరుగులు మాత్రమే చేశాడు. భారత్ తో జరిగిన మ్యాచ్ లో గోల్డెన్ డక్ అయ్యాడు. అక్షర్ పటేల్ తన వికెట్ తీసుకున్నాడు. న్యూజిలాండ్ తో జరిగిన తన కెరీర్ లోని చివరి మ్యాచ్ లో అతను 2 పరుగులు చేశాడు. ముష్ఫికర్ రహీమ్ 2022లో టీ20లకు గుడ్ బై పలికారు. ఇక మీద టెస్టులు మాత్రమే ఆడనున్నట్లు తెలుస్తోంది.



# ఫైనల్లో ఆడనున్న మ్యాథ్యూ హెన్రీ

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ పోరుకు రంగం సిద్ధమైంది. క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న ఈ తుది పోరులో భారత్ – న్యూజిలాండ్ తలపడనున్నాయి. అయితే ఈ పోరులో భారత్ కు గట్టి సవాల్ ఎదురుకానున్నట్లు తెలుస్తోంది. టీమిండియాను దెబ్బ కొట్టడమే లక్ష్యంగా కివీస్‌కు చెందిన ఓ ప్రమాదకర ఆటగాడు ఈ ఫైనల్ బరిలోకి దిగనున్నాడు. అతడు మరెవరో కాదు న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాథ్యూ హెన్రీ. వాస్తవానికి అతడు గాయం కారణంగా రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆడలేదు. దీంతో అతడు ఫైనల్ లో కూడా ఆడడని అంతా భావించారు. కానీ ఇప్పుడతడు తుది పోరు బరిలోకి దిగుతాడని స్పష్టత ఇచ్చాడు కివీస్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్. దీంతో భారత జట్టుకు ఓ తలనొప్పి వచ్చి పడిందని క్రికెట్ అభిమానులు అనుకుంటున్నారు. ఎందుకంటే మ్యాథ్యూ హెన్రీకి భారత్ పై వన్డేల్లో మంచి రికార్డు ఉంది. అతడు భారత్ పై 11 వన్డేలు ఆడి 21 వికెట్లు తీశాడు. భారత్ పై అతడి బౌలింగ్ యావరేజ్ 21, ఎకానమీ 4.48, స్ట్రైక్ రేట్ 28గా ఉంది. మొత్తంగా ఇది మూడో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన ఇది. వన్డేల్లో నెదర్లాండ్, శ్రీలంక తర్వాత భారత్ పై అతడు అద్భుతంగా రాణించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గ్రూప్ స్టేజ్ మ్యాచులోనూ.. దుబాయ్ లో భారత్ పై హెన్రీ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్ లో 5 వికెట్లు తీసి 42 పరుగులు చేశాడు. భారత్ పై అతడికి బెస్ట్ బౌలింగ్ పెర్ఫార్మెన్స్. దుబాయ్ లాంటి స్లో పిచ్ పై తన ఫాస్ట్ బౌలింగ్ తో మ్యాథ్యూ హెన్రీ మంచి ప్రభావం చూపించగలడు. పైగా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా తరచుగా అతడి బౌలింగ్ లో వికెట్ కోల్పోతున్నాడు. కాబట్టి అతడు తిరిగి రావడం కూడా భారత్ పై ఒత్తిడి పెంచే విషయమనే చెప్పాలి. ఫైనల్ మ్యాచ్ లో అతడు కీలకంగా రాణిస్తాడనడంలో ఎటువంటి సందేహం లేదు. అతడి నుంచి భారత్ కు ముప్పు ఉందనే చెప్పాలి. కాబట్టి భారత్ జట్టు అతడిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక వ్యూహంతో బరిలోకి దిగాల్సిన అవసరముంది.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక




# విషపూరితమైన బాలీవుడ్ ని వదిలేశా

## : ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్



హిందీ సినీ రంగంపై ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. విషపూరితంగా మారిన బాలీవుడ్ ను తాను వదిలేశానని ఆయన స్పష్టం చేశారు. బాలీవుడ్ కేవలం బాక్సాఫీస్ నంబర్లనే చూస్తోందని... క్రియేటివిటీకి అతి తక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని దుయ్యబట్టారు. ప్రతి ఒక్కరూ అవాస్తవిక లక్ష్యాలను పెట్టుకుంటున్నారని... రూ. 500 కోట్లు లేదా రూ. 800 కోట్లు వసూలు చేసే సినిమాలను నిర్మించాలనుకుంటున్నారని అన్నారు. బాలీవుడ్ లో సృజనాత్మకత చచ్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన సొంత బాలీవుడ్ పరిశ్రమ పరిస్థితిని చూసి తాను ఎంతో అసంతృప్తి చెందుతున్నానని అనురాగ్ కశ్యప్ చెప్పారు. క్రియేటివిటీకి ప్రాధాన్యత లేని బాలీవుడ్ లో తాను ప్రయోగాలు చేయలేనని అన్నారు. బాలీవుడ్ లో అందరూ లాభాలను మాత్రమే చూస్తున్నారని చెప్పారు. 'నా మార్జిన్ ఎంత... నేను నష్టపోతానేమో... ఈ సినిమా వద్దు' అని బాలీవుడ్ నిర్మాతలు అంటుంటారని విమర్శించారు. సినిమా షూటింగ్ ప్రారంభంకావడానికి ముందు నుంచే సినిమాను ఎలా సేల్ చేయాలని ఆలోచిస్తుంటారని దుయ్యబట్టారు. దీనివల్ల మంచి సినిమా తీయాలనే ఆసక్తి కూడా చచ్చిపోతోందని అన్నారు. అందుకే తాను బాలీవుడ్ ని వదిలేయాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. వచ్చే ఏడాది తాను ముంబైని వదిలి వెళతానని అన్నారు. సినిమాల విషయానికి వస్తే... టాలీవుడ్ లో అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జంటగా నటించిన చిత్రంలో అనురాగ్ కశ్యప్ కీలక పాత్రను పోషించారు. ఈ సినిమా తెలుగు, హిందీ భాషల్లో విడుదల కాబోతోంది. విడుదల తేదీని ఇంకా ప్రకటించాల్సి ఉంది. మరోవైపు, అనురాగ్ కశ్యప్ బెంగళూరుకు షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

## సాయిపల్లవి తరువాత రుక్మిణీ వసంత్



సాయిపల్లవి... మంచి నటి... అంతకు మించిన డాన్సర్. తెలుగు సినిమా అభిమానులు హీరోల డాన్సుల గురించి మాత్రమే కాకుండా తన డాన్స్ గురించి మాట్లాడుకునేలా చేసిన ఆర్టిస్ట్. అటు మోడ్రన్ స్టెప్పులు... ఇటు క్లాసికల్ డాన్సుల విషయంలో ఆమె వేగాన్ని అందుకోవడం మిగతా హీరోయిన్స్ కి చాలా కష్టమైన విషయమే. పద్ధతికి పట్టుచీర కట్టినట్టుగా కనిపించే సాయిపల్లవి, తాను పోషించిన ప్రతి పాత్రకు ఒక పవిత్రతను తీసుకొస్తుంది.అయితే సాయిపల్లవి అన్నిరకాల పాత్రలు చేయదు. ఆమె ఎంచుకునే పాత్రలు బలమైనవిగా... విభిన్నమైనవిగా ఉంటాయి. ఏదైనా ఒక పాత్ర గురించిన ప్రస్తావన వస్తే, ఈ పాత్ర సాయిపల్లవి అయితే బాగుంటుందని ఆడియన్స్ చెప్పే పరిస్థితి వచ్చేసింది. ఆమె కోసం కొన్ని కథలను .. పాత్రలను డిజైన్ చేస్తూ ఉండటంతో సాయిపల్లవి బిజీ అయిపోయింది. అందువలన సాయిపల్లవి స్థానంలో ఎవరిని తీసుకోవాలా అనే ఆలోచన చేస్తున్న మేకర్స్ కి ఇప్పుడు కనిపిస్తున్న ఒకే ఒక ఆప్షన్ రుక్మిణీ వసంత్.రుక్మిణీ వసంత్ బెంగుళూర్ బ్యూటీ. గ్లామర్ క్వీనేమీ కాదు... కానీ సాయిపల్లవి మాదిరిగానే ఏదో తెలియని ఆకర్షణ ఉంటుంది. కట్టూ... బొట్టూ... నవ్వు... నడక... ఇవన్నీ చూస్తే మన పక్కింటి అమ్మాయిలా అనిపిస్తుంది. 'సప్తసాగరాలు దాటి' సినిమాతో యూత్ కి కనెక్ట్ అయిన ఈ సుందరి.. భగీరా, భైరతి రణగళ్ సినిమాలతో మరింత క్రేజ్ ను సొంతం చేసుకుంది. ఆ సినిమాల అనువాదాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైంది. సాయిపల్లవి కుదరదని చెప్పిన ప్రాజెక్టులు రుక్మిణి వైపు వెళుతున్నట్టుగా టాక్. నటన ప్రధానమైన పాత్రలకు ప్రాధాన్యతనిచ్చే రుక్మిణీ, తెలుగులో నిలదొక్కుకుంటుందేమో చూడాలి మరి.




# ఓటీటీకి మలయాళ మిస్టరీ థ్రిల్లర్!

మలయాళ సినిమాల పట్ల ఇతర భాషా ప్రేక్షకులకు ఆసక్తి పెరిగిపోయింది. అందువలన ఓటీటీ ద్వారా వస్తున్న మలయాళ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో 'ది సీక్రెట్ ఆఫ్ ఉమెన్' సినిమా పట్ల అందరూ కుతూహలంతో ఉన్నారు. అలాంటి ఈ సినిమా త్వరలో 'సన్ నెక్స్ట్' ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది. అందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చేసింది. ఈ సినిమాకి ప్రజేష్ సేన్ కథ .. స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా, దర్శక నిర్మాతగాను వ్యవహరించాడు. నిరంజన అనూప్ .. అజూ వర్గీస్ .. శ్రీకాంత్ మురళి ప్రధానమైన పాత్రలను పోషించారు. జీనా – సెంథిల్, ఎల్డో – షీలా అనే రెండు జంటల మధ్య ఈ కథ నడుస్తుంది. వారి మధ్య ఉన్న సంబంధం ఏమిటి? అనుబంధం ఏమిటి? అనేది కథ. ఓటీటీ సినిమాల ద్వారా అజూ వర్గీస్ .. శ్రీకాంత్ మురళి .. నిరంజనా అనూప్ .. ఈ ముగ్గురూ కూడా ఇతర భాషా ప్రేక్షకులకు సుపరిచితులే. త్వరలోనే సన్ నెక్స్ట్ వారు స్ట్రీమింగ్ డేట్ సనౌన్స్ చేయనున్నారు. మిస్టరీ థ్రిల్లర్ జోనర్లో నడిచే ఈ కథ ప్రేక్షకులకు ఎంతవరకూ కనెక్ట్ అవుతుందనేది చూడాలి.

## జాన్వీ కపూర్ పుట్టిన రోజు సందర్భంగా


# ఆర్‌సి16 టీం నుంచి స్పెషల్ పోస్టర్

అందాల తార జాన్వీ కపూర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి ఆర్‌సి16లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఉప్పెన మూవీతో బాక్సాఫీస్ షేక్ చేసిన బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. నేడు (మార్చి 6) జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా ఆర్‌సి16 టీం స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. జాన్వీ కపూర్‌కు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సెట్ నుండి ఆమె స్టిల్‌ను రిలీజ్ చేశారు. అయితే ఇది బిహైండ్ ది సీన్‌కు సంబంధించిన స్టిల్. ఇది అఫీషియల్ లుక్ కాదు అని టీం క్లారిటీ ఇచ్చింది. మొదటి షెడ్యూల్ సమయంలో మైసూర్‌లో క్లిక్ చేసిన సాధారణ ఫోటో అని స్పష్టం చేశారు. జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ వచ్చినప్పుడు అందరూ మెస్మరైజ్ అవుతారని టీం అంచనాలు పెంచేసింది. నవంబర్ 2024లో మైసూర్‌లో జరిగిన మొదటి షెడ్యూల్‌లో జాన్వీ కపూర్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో తాజాగా ప్రారంభమైన కొత్త షెడ్యూల్‌లోనూ జాన్వీ కపూర్ పాల్గొనబోతోన్నారు. ఈ షెడ్యూల్ 12 రోజుల పాటు కొనసాగుతుంది. హీరో, హీరోయిన్, ఇతర ఆర్టిస్టులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.ఈ చిత్రంలో 'కరుణడ చక్రవర్తి' శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తుండగా, ప్రముఖ కెమెరామెన్ రత్నవేలు విజువల్స్ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు %=జ%16ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నాయి.




## శ్రీకాంత్ నటవారసుడు

# బిగ్ ప్లానింగ్స్



టాలీవుడ్‌లో 100 సినిమాల నటుడు అవ్వడం అంటే ఆషామాషీ కాదు. అలాంటి అరుదైన ఫీట్ వేసాడు ప్రతిభావంతుడైన శ్రీకాంత్. ఆరంభం విలన్ వేషాలతో మొదలై, ఆ తర్వాత కొన్ని సహాయపాత్రల్లో మెరిసి, కథానాయకుడిగా ఎదిగిన శ్రీకాంత్ 100 పైగా చిత్రాల్లో నటించాడు. అతడికి మెగా అండదండలు పుష్కలంగా ఉండటం ప్రధాన బలం. మెగాస్టార్ చిరంజీవిని అన్నయ్య అని పిలవడమేగాక, చిరు సినిమాల్లో శ్రీకాంత్ నటించాడు. మెగా హీరోల సినిమాల్లో కీలక పాత్రలను పోషించాడు.శతాధిక చిత్రాల కథానాయకుడు శ్రీకాంత్ తన కుమారుడు రోషన్ సినీకెరీర్ కోసం అద్భుత ప్రణాళికలు రచించారు. నిర్మలా కాన్వెంట్ సినిమాతో కెరీర్ ప్రారంభించిన రోషన్ ఆ తర్వాత పెళ్లి సంద–డిలో నటించాడు. ఈ రెండు సినిమాల్లో అతడి ఛామింగ్ లుక్స్, డ్యాషింగ్ యాటిట్యూడ్, నటన ఫ్యాన్స్ కు నచ్చాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో మహేష్ తర్వాత అంత ఛామ్ ఉన్న కథానాయకుడిగాను రోషన్ కి గాళ్స్ లో ఫాలోయింగ్ ఉంది. అతడు నటించే ప్రతి సినిమాతో పరిణతి ని చూపాల్సి ఉంటుంది.ప్రస్తుతం రోషన్ కెరీర్ గురించి శ్రీకాంత్ పెద్ద ప్లానింగ్స్ తో ఉన్నారని సమాచారం. ఇప్పటికే వైజయంతి మూవీస్ లో స్పోర్ట్స్ డ్రామా– చాంపియన్స్ కోసం శ్రమిస్తున్న రోషన్, తదుపరి లింగుస్వామితో సినిమా చేయడానికి ఒప్పందం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాని చాలా తక్కువ సమయంలో పూర్తి చేసేలా ప్లాన్ చేసారు. రోషన్ తో సినిమాని పూర్తి చేసి తన మహాభారత్ ప్రాజెక్ట్ కోసం లింగుస్వామి ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉంటుంది. అలాగే రోషన్ వరుస సినిమాలతో క్షణం తీరిక లేనంత బిజీ కానున్నాడని తెలిసింది. తెలుగులో నలుగురు దర్శకులు క్యూలో ఉన్నారు.. కొన్ని కథలు ఫైనల్ అవుతున్నట్టు తెలిసింది. వీటి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. రోషన్ నటించిన క్రీడా నేపథ్య సినిమా %–%చాంపియన్స్%–% ఈ ఏడాది విడుదల కానుంది.

## అందం ఉంది .. అలాంటి పాత్ర మళ్లీ ఒకటి



తెలుగు తెరకి నాజూకైన అందాన్ని పరిచయం చేసిన అతి కొంతమంది కథానాయికలలో ఆషికా రంగనాథ్ ఒకరు. తమలపాకు లాంటి కోమలత్వానికి ఆమె కొలమానంగా కనిపిస్తుంది. కాలేజ్ చదువు పూర్తి కాగానే ఈ కన్నడ బ్యూటీ 2016లో ఓ కన్నడ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. పాలరాతి శిల్పానికి ప్రాణం పోసినట్టుగా ఉన్న ఈ సౌందర్యరాశికి అక్కడి ప్రేక్షకులు నీరాజనాలు పట్టారు. దాంతో అక్కడ ఆమె వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్లింది. కన్నడలో ఆషికా చాలామంది కుర్రాళ్ల ఆరాధ్య దేవతగా మారిపోయింది. దాంతో తెలుగు .. తమిళ భాషల నుంచి కూడా అవకాశాలు రావడం మొదలైంది. కన్నడతో పాటు తెలుగు .. తమిళ భాషల్లో చేయడం మొదలుపెట్టింది. అయితే తెలుగులో చేసిన 'నా సామిరంగ' మాత్రమే చెప్పుకోదగిన హిట్ గా నిలిచింది. ఆమె అందచందాలకు .. హావభావాలకు ఇక్కడి కుర్రాళ్లు కూడా గతంలోని తమ ఫేవరెట్ హీరోయిన్స్ ను మరిచిపోయారు. 'నా సామిరంగ' హిట్ తరువాత ఈ సుందరి జోరు పెరుగుతుందని చాలామంది అనుకున్నారు .. కానీ అలా జరగలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో కన్నడ మూవీ 'గతవైభవ' ఉంది. అలాగే తమిళంలో కార్తి జోడీగా చేసే 'సర్దార్ 2' ఉంది. ఈ రెండు సినిమాలు హిట్ అయితే ఆమె కెరియర్ కి కొంతకాలం పాటు ఢోకా ఉండదనే చెప్పాలి. తెలుగులో 'విశ్వంభర' చేస్తున్నప్పటికీ, ఆ పాత్రకి గల ప్రాధాన్యత ఏమిటనేది తెలియదు. అందువలన 'నా సామిరంగ' సినిమాలో వంటి పాత్ర మరొక్కటి పడితే ఈ బ్యూటీ గ్రాఫ్ పుంజుకుంటుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.